# చిత్రలేఖ నవల - మానవ స్వభావ చిత్రణ

# CHITRALEKHA NAVALA–MANAVA SWABHAVA CHITRANA

Link No.1-19/36, No.F.MRP-325/2019
(MRP - RUSA 2.0 STC JUNE 2019)

With the Financial Assistance from St.Theresa's College for Women (A)
Eluru under RUSA 2.0

P.SARANYA
Student Investigator
Class : II Year B.Sc., MECs
Regd. No.11805009
Student Minoir Research Project, 2020

రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్

తెలుగు విభాగము

శ్రీ వై.ఎన్.కళాశాల (NAAC-A) స్వయప్రతిపత్తి కళాశాల

**Copy of the Research work done by : PSaranya, II B.Sc., M.E.Cs.
Regd. No.11805009, Student Investigator,
RUSA Student Minor Research Project
Department of Telugu, Sri Y.N.College (A)
NAAC - A Grade College
with CGPA 3.41, College with Potential Excellence
NARASAPUR - 534 275**

# DECLARATION

I, **S.YACOB,** Department of Telugu, Sri Y.N.College (A), Narsapur, W.G.Dt., declare that this Research Work entitled **"CHITRALEKHA NAVALA–MANAVA SWABHAVA CHITRANA"** has been guided by me under the scheme of **RUSA Student Minor Research Project in Telugu** during the period from **June, 2019 to December, 2019** which has not previously formed the basis for the award of any Degree, Diploma, Associate Ship or Fellowship.

PRINCIPAL
PRINCIPAL
Sri Y.N.College (Autonomous)
NAAC Accredited 'A' Grade College
NARSAPUR - 534 275, W.G.Dt., (A.P)

SRI Y.N. COLLEGE (A) ★ NARSAPUR ★ NAAC 'A' Grade College

S.YACOB
GUIDE

# DECLARATION

I, P.SARANYA, student of II B.Sc., MECs, Regd. No.11805009, Sri Y.N.College (A), Narsapur, W.G.Dt., declare that this research work entitled **"CHITRALEKHA NAVALA–MANAVA SWABHAVA CHITRANA"** has been written by me under the guidance of Sri S.Yacob under the Scheme of RUSA Student Minor Research Project in Telugu during the period from June, 2019 to December, 2019 which has not previously formed the basis for the award of any Degree, Diploma, Associate Ship or Fellowship.

S.YACOB
Guide

P.SARANYA
Student Investigator

PRINCIPAL

PRINCIPAL
Sri Y.N.College (Autonomous)
NAAC Accredited 'A' Grade College
NARSAPUR - 534 275, W.G.Dt., (A.P)

SRI Y.N. COLLEGE (A) NARSAPUR
NAAC 'A' Grade College

# 'చిత్రలేఖ' నవల

# మానవ స్వభావ చిత్రణ

# విషయసూచిక


| క్రమసంఖ్య | విషయము | పేజి |
|---|---|---|
| 1. | చిత్రలేఖ నవల రచయితను గూర్చి..... | 01 |
| 2. | చిత్రలేఖ నవల లోని పాత్రలు ..... | 01 |
| 3. | చిత్రలేఖ నవలను గూర్చి .... | 02-03 |
| 4. | చిత్రలేఖ నవల మూలకథ ..... | 04-11 |
| 5. | చిత్రలేఖ నవల లోని పాత్రల తాత్వికత ..... | 12-18 |
| | **చిత్రలేఖ నవల లోని పాత్రల మానవ స్వభావ చిత్రణ** | |
| 6. | చాణక్యుడు..... | 19-20 |
| 7. | విశాలదేవుడు ... | 21-23 |
| 8. | రత్నాంబరుడు .. | 24-26 |
| 9. | శ్వేతాంకుడు ,,,, | 27-29 |
| 10. | యశోధర ....... | 30-31 |
| 11. | బీజగుప్తుడు ...... | 32-35 |
| 12. | కుమారగిరి ..... | 36-39 |
| 13. | చిత్రలేఖ .... | 40- 45 |
| 14. | ముగింపు .... | 46. |


.............

## చిత్రలేఖ నవల రచయితను గూర్చి .. . .

చిత్రలేఖ నవల ప్రసిద్ధ హిందీ నవలా రచయిత శ్రీ భగవతీ చరణ్ వర్మ గారిచే రచింపబడింది. ఆయన జననం 30 ఆగష్టు 1903, మరణం 5 అక్టోబరు 1981. ఆయన ప్రసిద్ధ రచనలలో చిత్రలేఖ ఒకటి. ఇది 1934లో రచింపబడింది. ప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడు కేదార్‌నాథ్ వర్మ దర్శకత్వంలో ఈ నవల 1941లో ఒకసారి, 1964లో మరో సారి చలనచిత్రాలుగా రూపొందించబడింది. 1964లో నిర్మింపబడిన చిత్రానికి మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, అశోక్‌కుమార్ వంటి నటులకు, లతామంగేష్కర్ వంటి గాయనులకు ఎన్నో ప్రశంసలు, పురస్కారాలు లభించినా, 1941లో నిర్మింపబడిన చిత్రమే ఎక్కువ ప్రజా దరణ పొందింది. శ్రీ వర్మ రచించిన ' భూలేబిస్రే చిత్ర ' అనే పురాణనవలకు ఆయనకు 1961లో సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. 1971లో కేంద్రప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 1978లో అప్పటి కేంద్రప్రభుత్వం ఆయనకు రాజ్యసభ సభ్యత్వమిచ్చి గౌరవించింది. సామాజికంగా మానవస్వభావాలైన ప్రేమ, ద్వేషం, పుణ్యం, పాపం, తాత్వికత, ఆస్తికత, నాస్తికత మొదలైన అంశాలతో మానవ జీవితంలోని కల్లోల సంఘటనలు ప్రాతిపదికగా ఈనవల రచింపబడింది.

***నా చిత్రలేఖకు అనతోల్ ఫ్రాంసు 'థాయీ' కి నడుమ, నాకు, అనతోల్ ఫ్రాంసుకి ఉన్నంత అంతరం ఉన్నది. చిత్రలేఖలో ఒక సమస్య ఉన్నది. మానవజీవనాన్ని, అందులోని మంచిచెడుగుల్ని,పరిశీలించడంలో నా దృష్టికోణము, నా ఆత్మాలాపము నావి. --భగవతీ చరణ్‌వర్మ***

***( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు )***

## చిత్రలేఖ నవలలోని పాత్రలు :

చిత్రలేఖ నవల ఇతివృత్తం పాటలీపుత్రం రాజధానిగా మౌర్యసామ్రాజ్యాన్ని పాలించిన చంద్రగుప్తుని కాలంనాటిది, చంద్రగుప్తుడు, వాని మంత్రి చాణక్యుడు,పాటలీపుత్ర రాజనర్తకి చిత్రలేఖ, సామంతరాజు బీజగుప్తుడు, జితేంద్రియుడు, నిష్కామయోగి కుమా రగిరి, మహాగురువు రత్నాంబరుడు, వాని శిష్యులు క్షత్రియుడైన శ్వేతాంకుడు, బ్రాహ్మణు డైన విశాలదేవుడు, మరో సామంతరాజు మృత్యుంజయుడు,వానికుమార్తె యశోధర,ఈ నవల లోని ముఖ్యపాత్రలు.

## చిత్రలేఖ నవలనుగూర్చి . . .

పాపం అంటే ఏమిటి? అనే ప్రశ్నతో నవల ప్రారంభమౌతుంది.కాని ఈ నవలలో పాపపుణ్యాలొక్కటే ప్రధానాంశంకాదు. సాంఘిక, తాత్విక మానసికాంశాలెన్నో ఇందు చర్చింపబడ్డాయి.ఇది మానవజీవితాలను, స్వభావాలను వివిధకోణాలనుండి పరిశీలించిన ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతీపాత్ర మనకళ్ళెదుట కనిపించే సజీవమూర్తి.

పుట్టిన ప్రతీమనిషి లోకాన్ని, సమాజాన్ని పరిశీలించడం మొదలుపెట్టినప్పటినుండి అనేకసందేహాలు కలుగుతాయి,వాటిలో సాధ్యమైనవాటిని నివృత్తి చేసుకుంటాడు. కానివాటిపై ఒకఅభిప్రాయాన్ని ఏర్పరచుకుంటాడు. ఇది అతడు పెరిగిన వాతావరణాన్నిబట్టి, పొందిన జ్ఞానాన్నిబట్టి ఈ అభిప్రాయాలు మనిషి మనిషికి మారిపోతూవుంటాయి. అందువల్ల అతడు తనకు తోచిన ధర్మాలను నియమాలను ఏర్పరచుకొని, వాటిని నమ్మి, ఆచరించి ఇతరులను కూడా ఆచరింపచేయాలని ప్రయత్నిస్తాడు. కాని అందరూ తనవంటివారే కనుక, వ్యక్తులమధ్య అభిప్రాయభేదాలతో సంఘర్షణ మొదలవుతుంది. అప్పుడు మనిషికి రెండే మార్గాలు. ఒకటి సంఘంతో రాజీపడి, దానిని అనుసరించడం, ఇందులో సుఖంవుంది. రెండవది ఘర్షణకు దిగడం, దీనివల్ల కల్లోలం, అశాంతి..

పాపంఅంటే ఏమిటి ? ఇది అనాదిగావున్న మానవసహజ సమస్య. ఈ జిజ్ఞాసను అణచిపెడితే మూఢత్వమౌతుంది. కారణం తెలుసుకుంటే విజ్ఞానమౌతుంది. మహమ్మదు ప్రవక్త, ఏసుక్రీస్తు, సోక్రటిస్, బుద్ధుడు, జైనుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, వీరందరూ వివిధ మతాలకు , సమాజాలకు చెందినవారు.వారి సామాజిక పరిస్థితులకనుగుణంగా మానవత్వాన్ని మేల్కొల్పి, కొన్ని నియమాలను ఏర్పరచి, సిద్ధాంతాలను ప్రతిపాదించారు. అవే మతాలయ్యాయి. కాని వాటి అనుసరణలో వ్యక్తులస్వార్ధంవల్ల దాదాపు అన్నిమతాలూ చీలిపోయాయి. మతంలో మానవత్వలక్షణాలైన మంచితనం, సాటిజీవిపై జాలి, దయ వంటివి మాయమై, మనిషి మతాన్ని తన స్వార్ధానికి ఉపయోగించుకున్నాడు. కనుక మతం కంటె మానవత్వం ఎప్పుడూ గొప్పదే.

సాటిజీవిని జీవిలా చూడగలగడం మంచితనం, అదే పుణ్యం, సాటి జీవిని బాధ పెట్టేది పాపం. ఈ నవలలో రత్నాంబరుడు చెప్పినట్టు,

*'ఏవిషయమైనా తనకు మంచిదనితోచినపుడు, ఇతరులను బాధ పెట్టదని భావించినపుడు,ఇతరులకు హానికరం కానిదనిపించినపుడు,అదే మంచిఅనిపించుకుంటుంది.'*

*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 15)*

అదే పుణ్యం, ఇతరులకు హానికలిగిస్తే పాపం.కానీ మనంచేసేపని పుణ్యం కానీ, పాపంకానీ ఏపని అయినా కొంతమందికి సంతోషం కలిగిస్తే, మరికొంతమందికి బాధ కలిగించితీరుతుంది. ఆ నవలలో బీజగుప్తుని వలె, ఇతరులకు మంచిచెయ్యడంలో తనైనా నష్టపోవలసివస్తుంది. కనుకనే తనవల్ల ఎక్కువమందికి సంతోషంకలిగించేది మంచి,పుణ్యం, బాధకలిగించేది చెడ్డ,పాపం.అందుకే నవల ముగింపులో రత్నాంబరుడు చెప్పినట్టు

*'మనం పుణ్యం చెయ్యడంలేదు, పాపంచెయ్యడంలేదు, ఏదిచెయ్యాలో అదే చేస్తున్నాము '*

మానవుడు ప్రధానంగా సుఖాభిలాషి. దానిని అందుకోవడంలోని భిన్నత్వమే మానవుని భిన్న ప్రవృత్తులకు కారణమవుతుంది. తనకు దు:ఖం కలిగించేపని ఏదీ మనిషి చెయ్యడు. కానీ తన సుఖంకోసం మనిషి ఇతరులను బాధ పెట్టడానికి వెనుకాడడు. ఈ ప్రవ ర్తనే మనిషి పాప పుణ్యాలను నిర్ణయిస్తుంది. హింసలేనిదే సుఖం సాధ్యంకాదు, కానీ హింస దు:ఖానికి కారణం,

*ప్రపంచంలో సుఖదు:ఖాలున్నచోట పాపాన్ని దర్శించవచ్చు.'*

*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 14 )*

అంటాడు బీజగుప్తునితో రత్నాంబరుడు. భిన్నవాతావరణాలలో పెరిగే వ్యక్తులు, వారి అభిరుచులు,వారి ప్రవర్తనకు కారణం కనుక, వాటికనుగుణంగా పాపపుణ్యాల నిర్వ చనాలు కూడా మారిపోతూంటాయి. కనుక మానవజీవితంలోని తప్పొప్పులను నిర్ణయించడా నికి ప్రత్యేకించి విలువలంటూ ఏమీలేవు. ఈ నవలలో బీజగుప్తుడు, కుమారగిరులమధ్య చిత్రలేఖ ప్రవర్తన ఈవిషయాన్నే స్పష్టంచేస్తుంది. కనుక ' మనం పుణ్యం చెయ్యడంలేదు, పాపంచెయ్యడంలేదు, ఏదిచెయ్యాలో అదే చేస్తున్నాము ' అనిన రత్నాంబరుడి మాటలు సత్యం.

...............

## చిత్రలేఖ నవల మూలకథ ....

'పాపం అంటే ఏమిటి గురుదేవా ?' పాటలిపుత్రానికి,దూరంగా నిర్జనావాసం లోని ఆశ్రమంలో మహాప్రభువు, గురువు రత్నాంబరుని ఆయన శిష్యులు అడిగినప్రశ్న, సమాధానం క్లిష్టమైనదని, లోకానుభవంద్వారా మాత్రమే దానిని తెలుసుకోవడం సాధ్యమని చెప్పి, క్షత్రియత్వం రజోగుణ ప్రధానమైనది కనుక, తన శిష్యుడు, క్షత్రియుడైన శ్వేతాంకుని ఆయన తనపూర్వశిష్యుడు, క్షత్రియుడు, పాటలీపుత్ర సామంతరాజు అయిన బీజగుప్తునివద్ద, బ్రాహ్మణత్వం సత్వగుణ ప్రధానమైనది కనుక తన మరో శిష్యుడు విశాలదేవుని తనపూర్వ శిష్యుడు, జితేంద్రియుడు, కఠోర తపస్సంపన్నుడు అయిన కుమారగిరివద్ద ప్రవేశపెట్టాడు. వారి శిష్యరికంలో పాపం అంటే ఏమిటో తెలుసుకొమ్మని ఒక సంవత్సరం తరువాత తిరిగి ఆశ్రమంలో కలుసుకుందామని చెప్పాడు.

చిత్రలేఖ ఇక బ్రాహ్మణవితంతువు. 18 ఏళ్ళవయసులో భర్తను, పుత్రుని పోగొట్టుకొనిన ఆమెను ఒక నర్తకి చేరదీసి, నాట్యంలో శిక్షణనిచ్చింది, అపురూప సౌందర్యం, లావణ్యం, గల ఆమె తననాట్యనైపుణ్యంతో అచిరకాలంలోనే పాటలీపుత్రంలో గొప్ప నర్తకిగా పేరుపొందింది. ఒకనాట్యప్రదర్శనలో బీజగుప్తుని చూసినఆమె అతడిని ప్రేమించి అతనితో సాన్నిహిత్యం పెంచుకుంది.వివాహబంధం కాని వారి సంబంధం లోకానికి విదితమే. కాని క్రొత్తగా వారి లోకంలోకి అడుగుపెట్టిన శ్వేతాంకునికి అదివిచిత్రం. చిత్రలేఖకు తనపైగల ప్రేమపై బీజగుప్తునికి అచంచల విశ్వాసం.

కఠోర తపశ్చర్యతో శరీరాన్నిశుష్కింపచేసుకుని, అద్భుత తపశ్శక్తిని సాధించిన కుమారగిరి పాపాలకు, దుష్కర్మలకు రాగద్వేషాలకు అతీతుడు. నగరానికి దూరంగా ప్రశాంత ఆశ్రమంలో తపోనిష్టతో జితేంద్రియుడయ్యాడు. భౌతిక ప్రపంచాన్ని తిరస్కరించి, ఇంద్రియసుఖాలను త్యజించి,యౌవ్వనాన్ని వైరాగ్యంతో సమన్వయపరచి, అలౌకిక శక్తితో తన స్వీయమతానుసారం ఆనందాన్ని పొందాడు. కాని ఇది అతడి దురహంకారానికి కారణమయ్యింది. కనుకనే తనఆశ్రమంలో పాపానికి తావులేదని, ముందు పుణ్యకర్మను పరిచయం చేస్తే పాపాన్ని దర్శించడం సుకరమౌతుందని తెలిపి విశాలదేవుని తన శిష్యునిగా స్వీకరించాడు.

బీజగుప్తుడు, కుమారగిరి ఇరువురు రత్నాంబరుని శిష్యులే అయినా వారిరువురికి పూర్వపరిచయంలేదు. ఒకనాటి సాయం సంధ్యాసమయంలో బీజగుప్తుడు, చిత్రలేఖ దారితప్పి కుమారగిరి ఆశ్రమం చేరారు. బీజగుప్తునితోబాటు మరో స్త్రీ వుందని తెలియని కుమారగిరి తన ఆశ్రమం స్త్రీకి నిషిద్ధమని తన అయిష్టత తెలిపాడు. స్త్రీ తమస్సు వంటిదని,మాయామోహాలకు నిలయమనిన కుమారగిరి వాదాన్ని,

*'అందరూ తమోగర్భంనుంచి వచ్చినవాళ్ళే '* నంటూ ( పుట.39 )

తనతార్కికతతో, వాదనాపటిమతో ఖండించింది చిత్రలేఖ. ఆమెయవ్వనం, సౌందర్యం చూసి, వాక్చాతుర్యానికి ఆశ్చర్యపడి, ఆమెవాదానికి ప్రతివాదంచేయలేక, మీమాంసకు, తర్కచర్చలకు అంతులేదనిచెప్పి ఆమెనుండి తప్పించుకున్నాడు కుమారగిరి.వీరివాదం బీజగుప్తునికి సంతోషం కలిగించలేదు సరికదా ఆమె కుమారగిరివైపు ఆకర్షితమౌతోందని భావించాడు. అతడితో చిత్రలేఖ కుమారగిరిమూర్ఖుడని పైకినిందించినా, బీజగుప్తుని ఊహను నిజంచేస్తూ ఆమె కుమారగిరి సౌందర్యానికి ఆకర్షితమయ్యింది.

చంద్రగుప్తుని మంత్రి చాణక్యుడు నాస్తికుడు. ఒకనాటికొలువులో అతడు తత్వచర్చను ప్రారంభిస్తూ తనఅర్థశాస్త్రంలో పెక్కుచోట్ల మతధర్మాలను తిరస్కరించానని, మతవిశ్వాసాలకు భిన్నంగాప్రవర్తించినపుడే సంఘక్షేమాన్నిసాధించవచ్చునని తెలిపాడు. ఆ కొలువులోవున్న కుమారగిరి దానిని ఖండిస్తూ మతధర్మాలవల్లే లోకం తన అస్తిత్వాన్ని నిలుపుకుంటోందని వాదించాడు. 'భగవంతుడు భావనాసృష్టి ' అని చాణక్యుడు పలుకగా, కుమారగిరి మౌనంతో చక్రవర్తి చర్చముగిసినట్లు ప్రకటించి నాట్యానికి అనుమతించాడు. బీజగుప్తుని మందహాసాన్ని స్వీకరించి, ధ్యానంలోవున్న కుమారగిరి చూపుకై ఆశపడి, భంగపడి నాట్యం ఆరంభించింది చిత్రలేఖ. నాట్యం మంచిరసపట్టులోఉండగా కుమారగిరిలేచి ' తాను భగవంతుడిని చూశానని, ఇక్కడున్నవారికి చూపగలనని' అన్నాడు. ఇది కొందరు విన్నారు, కొందరు వినలేదు. చాణక్యుడు విన్నాడు, చంద్రగుప్తుడు, చిత్రలేఖ వినలేదు. రాజు అనుమతితో చాణక్యుడు చిత్రలేఖ నాట్యాన్ని మధ్యలో ఆపుచేయించాడు. ఇది తనకు అవమానంగా భావించిన చిత్రలేఖ చేసేదిలేక కోపంతో దూరంగా నిలబడింది.

కుమారగిరి వేదికపైకివచ్చి, సన్ననికాంతిరేఖ సృష్టించి, దానిని వలయాలుగా త్రిప్పి అఖండ జ్యోతిస్వరూపాన్ని సాక్షాత్కరించాడు. అది ఆకాశంలో లయమవ్వడాన్నిచూపి, సృష్టి, స్థితి, లయత్వాలను తెలిపి, అదే భగవత్స్వరూపమన్నాడు. ప్రజలకు, చక్రవర్తికి

కనిపించిన ఆ అద్భుతం చాణక్యునికి కనిపించలేదు. తనకళ్ళు తనను మోసంచేశాయని పలికి చాణక్యుడు తన ఓటమిని అంగీకరించాడు. విజయగర్వంతో వేదికదిగుతున్న కుమార గిరిని చిత్రలేఖ ఆపింది. తన నాట్యం మధ్యలోఆపి, తన అవమానానికి కారణమైనందుకు ప్రతీకారంతో అమె 'చాణక్యుని వలె తానూదానిని చూడలేదని, 'ఇంతకీ మీరుచూశారా ?' అని ప్రశ్నించింది. విచిత్రంగా తానూ దానిని చూడలేదని సమాధానమిచ్చాడు కుమారగిరి.

సంకల్పబలంతో ఇంద్రజాలాన్నిచూపి అతడు ప్రజలను, చక్రవర్తిని మోసంచేశాడని, అంతకంటే సంకల్పబలం కలవాడు కనుక చాణక్యుడు వాని ఇంద్రజాలానికి లోబడలేదని పలికింది చిత్రలేఖ.ఆత్మశక్తినెపంతో, కుతంత్రంతో, కుమారగిరి చేసిన మోసాన్నిబయటపెట్టి నందుకు ఆమెను అభినందించిన చాణక్యుడు, ఆమె శిరసున కిరీటాన్ని అలంకరించి, మోసగాడైన కుమారగిరిని శిక్షించే అధికారం చిత్రలేఖకే వుందని ప్రకటించాడు. తనను శిక్షించే అధికారం ఎవ్వరికీ లేదని విజయగర్వంతో నిలచిన కుమారగిరిన సమీపించిన చిత్ర లేఖ తన శిరసునవున్నకిరీటాన్ని వానిశిరసున అలంకరించింది. అవమానభారంతో కుమార గిరి సభ నుండి నిష్క్రమించాడు.

తన కుటీరానికివచ్చి శిక్ష, పరాజయాలనుగూర్చి పర్యావలోకనంచేస్తున్న కుమారగిరితో, అతడి వెనుకనే ఆశ్రమానికి వచ్చి, అతనిని ఓడించడం తనకు శక్తికి మించి నదని,పలికింది చిత్రలేఖ. ఆమె తనను అపహాస్యం చేస్తోందని భావించిన కుమారగిరి తాను సర్వసంగపరిత్యాగినని, మానావమానాలతో తనకు నిమిత్తంలేదని పలికాడు. తానుకూడా సర్వం పరిత్యజించి అతడినుండి తపోదీక్ష తీసుకోవడానికే అక్కడికి వచ్చానంది ఆమె. అది అంత సులభంకాదని, ఎన్నో కష్టనిష్ఠూరాలనెదుర్కోవాలని చెప్పినా, అప్పుడికే అతడి వ్యామో హంలో పడిన ఆమె, తన వాదనాపటిమతో తాను అందుకు సిద్ధపడే వచ్చానని అబద్ధమా డింది. ఆమె ఆకర్షణలోపడి తానేమైపోతానోనన్న భయాన్ని కుమారగిరి నిజాయతీగా ఆమె ముందే ఒప్పుకున్నాడు. ఎంత నిష్టాగరిష్టుడైనా అనుభవపూర్వకంగా తాను ఒక స్త్రీని ఎదు ర్కోవలసివచ్చి నపుడు అతని మానవసహజస్వభావమైన చంచలత్వం బయటపడింది. ఆ సమయంలో విశాలదేవుడు అక్కడికి రావడంతో తమ ఏకాంతానికి భంగం కలిగినందుకు చిత్రలేఖ వానిని మనసులోనే నిందించగా, కుమారగిరికూడా వానిని నిందించడంలో ఆమె పై వ్యామోహంతో అతడి మనసులోనిమార్పు స్పష్టమౌతుంది.

చిత్రలేఖ విజయం శ్వేతాంకుడికి ఆనందం కలిగించినా బీజగుప్తుడి అంతరంగం సంక్షోభితమయ్యింది. చిత్రలేఖ,కుమారగిరి వలె, అతడికి అంత వాదనాపటిమ

లేకపోయినా సూక్ష్మబుద్ధితో ఇతరులనైజాన్ని గ్రహించగల నేర్పు వుంది. చిత్రలేఖ, కుమార గిరి ఇద్దరూ అహంకార పూరితులని, ఆరోజు ఇద్దరూ ఓడిపోయారని, తమతమ గతులు తప్పారని, త్వరలో ఇద్దరూ పతనమైపోతారని తనమాటలలోని నిజాన్ని తెలుసుకోవాలంటే చిత్రలేఖ ఇంటికివెళ్ళి ఆమెముఖకవళికలు పరిశీలించమని అతడు శ్వేతాంకుడితో చెప్పాడు. చిత్రలేఖ ఇంటికి వెళ్ళిన శ్వేతాంకుడు అది యదార్థమని గ్రహించాడు. తాను కుమారగిరి పట్ల ఆకర్షితురాలినయ్యానని, అతడితో చెప్పడమేకాక, ఆ విషయం బీజగుప్తుడితో చెప్ప వద్దంది చిత్రలేఖ. ఆమె బీజగుప్తుడితోకూడా ' సృష్టి నిరంతరం పరివర్తనతో కూడినట్టిదని, మార్పు సర్వత్రా అనివార్యమనిచెప్పి,తానూమారబోతున్నానని సంకేతాత్మకంగా సూచించింది. కాని బీజగుప్తుడిలో ఆశ్చర్యాన్నిచూసి కలవరపాటుతో వానిపై కపటప్రేమ నటించింది.

పాటలిపుత్రపు మరో సామంతరాజు మృత్యుంజయుడు. చిత్రలేఖ, బీజగుప్తుల సంబంధం తనకు తెలిసినప్పటికి, తనకుమార్తెను బీజగుప్తుడికిచ్చి పెళ్ళిచెయ్యాలని అతడి సంకల్పం. అగ్నిసాక్షిగా కాకపోయినా చిత్రలేఖ తన భార్య అంటాడు బీజగుప్తుడు. భార్య కాదుకనుక, ఆమెకు పుట్టబోయే సంతానానికి వారసత్వయోగ్యతలేదని, ఈ సమస్యను చిత్ర లేఖనే పరిష్కరించమంటాడు మృత్యుంజయుడు. అప్పటికే కుమారగిరిపై వ్యామోహంతో వున్న చిత్రలేఖ, తనకు బీజగుప్తునికి భార్యనయ్యే యోగ్యత లేదని, అతనికోసంతన ప్రేమను త్యాగం చేస్తున్నానని చెప్పి ఆత్మవంచన చేసుకుంది. అదేసమయంలో కుమారగిరి, ఆమె తనవద్ద సన్యాసదీక్ష తీసుకోవడానికి సిద్ధపడిన విషయం బయటపెట్టి, అవకాశాన్ని వినియో గించుకున్నాడు. పైగా కుమారగిరికూడా చిత్రలేఖ వైపు ఆకర్షితుడయ్యాడు కనుక కుమార గిరికూడా బీజగుప్తుడు, యశోధరల వివాహాన్ని సమర్థించాడు. చిత్రలేఖ, కుమారగిరుల సంబంధం ఇంతవరకు వస్తుందని బీజగుప్తుడు. ఊహించలేదు. తనవిషయం బీజగుప్తునకు తెలిసిందన్న ధైర్యంతో తెగించి, అందరి సమక్షంలో తనకు సన్యాసదీక్ష ఇప్పించమని కుమా రగిరిని కోరింది చిత్రలేఖ. కానీ అతడంగీకరించలేదు. తనకూతురి క్షేమంకోసం ఆమె ప్రేమ నుత్యాగం చెయ్యమన్నాడు మృత్యుంజయుడు. కాని చిత్రలేఖకు తనకు మధ్యగలప్రేమ అమరమైనదని చెప్పి అక్కడినుండి నిష్క్రమించాడు బీజగుప్తుడు. చిత్రలేఖ ఎలాగూ బీజగు ప్తుని విడిచిపెట్టదలచుకున్నది కనుక, వారిమధ్య వియోగమే మంచిదన్నాడు కుమారగిరి. చిత్రలేఖ,కుమారగిరుల ప్రవర్తనచూసి నర్మగర్భంగా నవ్వుకున్నాడు విశాలదేవుడు. కుమార గిరి ఆలోచనలు ఎటుదారితీస్తున్నాయో అతడు స్పష్టంగానే గ్రహించాడు.

చిత్రలేఖ పయనించేది నిరంతరప్రణయ ప్రయాణం. అందరిలా మొదట వివాహం, భర్త మరణం, తరువాత కృష్ణాదిత్యుడు, తరువాత వానిమరణం తరువాత బీజగుప్తుడితో పరిచయం, ఇప్పుడు కుమారగిరి. అతడి వ్యామోహంలోపడి ఆమె తన అంతరాత్మనే వంచించింది. పైకి బీజగుప్తుని కోసం ప్రేమత్యాగం, లోలోపల స్వార్థం. ఆమె తన ఆభరణాలను, ఆస్తిని నమ్మకమైన దాసికి అప్పగించి, కుమారగిరి ఆశ్రమంచేరి వానిన్రేమించి వానికోసమే వచ్చానని సత్యమే చెప్పింది. కామరహితమైనప్రేమ సాధ్యమా? ఇదీ కుమారగిరి ప్రశ్న. చివరకు చిత్రలేఖ బలవంతంమీద ఒప్పుకుని ఆమెకు దీక్ష ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. ' ఈ రాత్రికే ఆమెకోసం కుటీరంనిర్మించాలేమో ' నన్న విశాలదేవుని మాటలలో కుమారిగిరికి వ్యంగ్యంగానూ, గురుధిక్కారంగానూ, అనిపించి వానిపై ఆగ్రహించడం వానిలో ఆత్మన్యూనతాభావానికి సూచకం. అతడికి హడలిపోయిన విశాలదేవుడు ఆ రాత్రికే ఆమెకోసం కుటీరం నిర్మించడానికి సిద్ధపడ్డాడు.

అప్పటికే మృత్యుంజయుని కుమార్తె యశోధరతో ప్రేమలోపడిన శ్వేతాంకుడు దానిని ఆమెకు తెలియపరచడంకోసం ప్రయత్నిస్తున్నాడు. కానీ తన ఉన్నత వ్యక్తిత్వం ద్వారా యశోధరను బీజగుప్తుడు ఆకర్షించినంతగా శ్వేతాంకుడు ఆకర్షించలేక పోయాడు. దీనితో తనగురువు బీజగుప్తుని పైనే అసూయ, ద్వేషం పెంచుకున్నాడు శ్వేతాంకుడు.అందువల్ల పలుసందర్భాల్లో యశోధర ముందు అతడినిగూర్చి చులకనగా మాట్లాడి, తనే చులకనయ్యాడు. కానిబీజగుప్తునికి కావలసింది యశోధరలోని పవిత్రత, సద్గుణాలు, శాంతి... ఇవికాదు, తనలో ఉష్ణరక్తం ప్రవహింపచేసి, సుఖానుభూతినిచ్చే ప్రేమ. అది చిత్రలేఖలో వుంది.

తాను సన్యాసదీక్ష తీసుకున్నానని చిత్రలేఖ తనకు ఉత్తరం రాయడం బీజగుప్తునికి ఆశ్చర్యం కలిగించింది. ఒకనాటిరాత్రి నిద్రపట్టక కుమారగిరి ఆశ్రమం చేరి చిత్రలేఖ కుటీరంలో ఆమెను కలుసుకున్నాడు బీజగుప్తుడు. నిరాడంబరంగా దర్భలపై శయనించిన ఆమెను చూశాడు. ఆమెపైతన ప్రేమను ప్రకటించాడు, తాను ఇతరులను వివాహం చేసుకోవడం అసంభవమన్నాడు. ఆమె మనంకొన్నాళ్ళు విడిగా ఉందామని, ప్రేమలో వియోగాన్నికూడా అనుభవిద్దామని అనడంతో నిస్సహాయంగా ఆమెనువిడిచి వచ్చేశాడు. ఇదంతా చూసిన కుమారగిరి ఆమెతో ' నన్ను ప్రేమించానన్నావు, ఇప్పుడు బీజగుప్తుని ప్రేమిస్తున్నానన్నావు, ఇందులో ఏది నిజం ? అన్నాడు. ఒక పురుషుడు ఏకకాలంలో ఇద్దరు స్త్రీలను ప్రేమించగలిగినపుడు, ఒక స్త్రీ ఇద్దరు పురుషులను ప్రేమించగలగడం సాధ్యమేనంది చిత్ర

లేఖ. ఇంతకీ ఆమె వంచించింది బీజగుప్తుడినా? లేక కుమారగిరినా? లేక తనఅంతరాత్మ నా? అన్నది ప్రశ్న.

పాటలీపుత్రంలో వుంటే చిత్రలేఖ పదేపదే గుర్తుకువస్తోందని బీజగుప్తుడు కాశీకి ప్రయాణమవ్వడంతో యశోధర తనకు దూరమవుతుందని ఆందోళన చెందిన శ్వేతాం కుడు ఆవిషయం మృత్యుంజయునికి చెప్పివస్తానని బయలుదేరాడు. అతడి ఆంతర్యాన్ని గ్రహించి నవ్వుకున్నాడు బీజగుప్తుడు. బీజగుప్తుని ప్రయాణం సంగతి తెలిసి యశోధరకూడా తన తండ్రిని కాశీకి బయలుదేరదీసింది. ఒంటరిగా వెళ్ళాలనుకున్న బీజగుప్తునికి శ్వేతాం కుడు చేసింది మంచా? చెడా? చిత్రలేఖకోసం తను మదనపడుతుంటే, యశోధర ప్రేమకై శ్వేతాంకుడు ఉత్సాహపడుతున్నాడు. కానీ యశోధర హృదయంలో బీజగుప్తునికి సర్వోత్తమ స్థానం వుంది. అది గ్రహించలేని శ్వేతాంకుడు ఆమెమెప్పుకోసం తనగురువైన బీజగుప్తుని ఈర్ష్యతో నిందించి, ఆమెచేత తిట్లుతిన్నాడు.

చిత్రలేఖ అందానికి దాసుడైన కుమారగి ఆమెను ప్రేమించడం మొదలు పెట్టాడు. అతడి ఆలోచనలు, శరీరం, మనసు క్రమంగా అదుపు తప్పుతున్నాయి. కానీ చిత్రంగా ఆశ్రమంలో ప్రవేశించాక ఆమెలో ఆత్మవిమర్శ మొదలయ్యింది. ఆమె దేనికోసం అక్కడికి వచ్చిందో, అది సానుకూలమయ్యేసరికి ఆమెలో అతడిపై వ్యతిరేకత మొదల య్యింది. తనంతతాను అతడికి దగ్గరకావాలని వచ్చిన ఆమెకు అతడి స్పర్శకుడా దుస్సహ మయ్యింది. తానుబీజగుప్తుని వదలి వచ్చి తప్పుచేశాననిన ఆమెమాటలువిని విశాలదేవుడు వ్యంగ్యంగా నవ్వుకున్నాడు. ఆమె అది పట్టించుకోకుండా శ్వేతాంకుని తనవద్దకు తీసుకు రమ్మంది. అతడు బీజగుప్తునితో కాశీకి వెళ్ళాడనితెలిసి హతాసురాలయ్యింది.ఆమెబాధచూసి విశాలదేవుడు ఆమెను తిరిగి పూర్వజీవితం స్వీకరించమన్నాడు. ఆమెవదలిపోతే తనగురువు కుమారగిరి పూర్వఔన్నత్యం పొందుతాడని వాని నమ్మకం. సాకారోపాసన పేరుతో కుమార గిరి ఆమెనులొంగదీసుకోవాలని చూసినా ఆమె రౌద్రంతో అతడిని తిరస్కరించి, తానువానిని ప్రేమించలేదని, తన ఆధిక్యం ప్రదర్శించడానికే వచ్చానని, తన ఆశయం నెరవేరిందని, తాను వెళ్ళిపోతున్నాని చెప్పింది. తన పతనానికి కారణమయినట్లే, తన ఔన్నత్యానికి కారణం కమ్మని, అంతవరకు ఆగమని, కుమారగిరి ఆమెను ప్రాధేయపడ్డాడు.ఈ విధంగా అటు బీజగుప్తుడు, ఇటు కుమారగిరి ఇద్దరి సంపూర్ణ పరాజయానికి కారణమయ్యింది చిత్రలేఖ.

తనప్రమేయంలేకుండానే తన జీవితం నుండి చిత్రలేఖ నిష్క్రమించడం, యశోధర ప్రవేశించడంతో అశాంతితో కాశీనుండి తిరిగి పాటలీపుత్రానికి ప్రయాణమయిన

బీజగుప్తుడు. చిత్రలేఖను మరచిపోవడం అసంభవమనుకున్న అతడే, ఆమెతనను పరిత్యజించినపుడు తనూ ఆమెను ఎందుకు పరిత్యజించకుడదు అన్న ఆలోచనతో, ఒక సన్యాసి ఉపదేశంతో తన ప్రమేయం లేకనే యశోధరను వివాహమాడడానికి నిర్ణయించుకున్నాడు. తన పతనానికి కారణమయ్యిందని ప్రతీకారేచ్ఛతో కుమారగిరి, 'యశోధరను బీజగుప్తుడు వివాహం చేసుకున్నాడని, ఇక నీకు నేనేదిక్కనిచెప్పి' అబద్ధమాడి చిత్రలేఖను సంపూర్ణంగా లొంగదీసుకున్నాడు. ఆమెకూడా అతడి మాయమాటలు విని అతడికి లొంగిపోయింది. ఈవిధంగా ఇద్దరూ ఒకరి పతనానికి మరొకరు కారణమయ్యారు, కాని విశాలదేవునిద్వారా బీజగుప్తుడు యశోధరను వివాహమాడలేదన్న నిజంతెలిసిన చిత్రలేఖ అతడికి కృతజ్ఞతలు తెలిపి కుమారగిరిని తీవ్రంగా నిందించి అతడిని విడిచి తిరిగి తన మందిరానికి చేరుకుంది.

కాశీనుండి వచ్చిన బీజగుప్తుడు తిరిగి చిత్రలేఖను కలుసుకోదలచుకోలేదు. అలాఅని ఎంతకాదనుకున్నా ఆమె ఆలోచనలు అతడిని విడిచిపోనూలేదు. చివరకు తనే మృత్యుంజయునికడకు వెళ్ళి యశోధరను తనకిచ్చి పెళ్ళిచెయ్యమని అడగనిశ్చయించుకున్నాడు. కానీ శ్వేతాంకుడు తాను యశోధరను ప్రేమిస్తున్నానని, ఆమెను విడిచి వుండలేనని చెప్పడంతో మళ్ళీ అతడిలో అంతర్మథనం ప్రారంభమయ్యింది. అతడిలోని త్యాగమూర్తి బయటకువచ్చాడు. తనే మృత్యుంజయుడి ఇంటికి వెళ్ళి యశోధరను శ్వేతాంకునికిచ్చి పెళ్ళిచెయ్యమన్నాడు. అతడు బీదవాడని మృత్యుంజయుడు తిరస్కరించినా, తన యావదాస్థితోబాటు తన సామంతరాజపదవిని సైతం వానికి త్యాగంచేసి, యశోధర శ్వేతాంకుల వివాహానికికారణమయ్యాడు.

మందిరానికి తిరిగివచ్చిన చిత్రలేఖలో అంతర్మథనం ప్రారంభమయ్యింది. అంత వంచన, నమ్మకద్రోహంచేసి, తిరిగి బీజగుప్తుని కలునుకోవడానికి ఆమెకుధైర్యం చాలలేదు. తనసర్వస్వం శ్వేతాంకునికి త్యాగంచేసి అన్నిటిని విడిచి, అర్ధరాత్రివేళ ఒంటరిగా నడచి పోతున్న బీజగుప్తుని పాదాలపై వాలిపోయి తనసుక్షమించమని వేడుకుంది చిత్రలేఖ. తాను అన్నింటిని త్యజించానని పేదవాడినని,తనను పోనివ్వమన్నాడు బీజగుప్తుడు . తన వద్ద చాలా ధనం వుందని దానితో బ్రతుకుదామంది చిత్రలేఖ, తాను అన్నింటిని విడిచింది ఆమెనుండి స్వీకరించడానికి కాదన్నాడు బీజగుప్తుడు. చివరకు ఆమెకుడా తన సర్వస్వాన్ని త్యాగంచెయ్యడంతో ప్రేమ ఒక్కటే పరమావధిగా తమ విశాల నూతన ప్రపంచంలోకి అడుగు పెట్టారు చిత్రలేఖా బీజగుప్తులు.

సంవవత్సరం గడిచాక తనను కలసిన తన శిష్యులు శ్వేతాంకుడు, విశాలదేవులను ప్రశ్నించాడు గురువు రత్నాంబరుడు

***'బీజగుప్తుడు, కుమారగిరులలో ఎవరు పాపి?'***

బీజగుప్తుడు దేవుడు, కుమారగిరే పాపి అంటాడు శ్వేతాంకుడు. కుమారగిరి అజేయుడు, బీజగుప్తుడే పాపి అంటాడు విశాలదేవుడు. నిజానికి పాపం అంటూ ఏది లేదని, భిన్నవాతావరణాలలో, సామాజికపరిస్థితులో జీవించి, లోకానుభవం పొందారు కనుక పాపానికి నిర్వచనాలుకూడా భిన్నంగానేవున్నాయని, నిజానికి పాపానికి ఏ నిర్వచనమూ సరిపడదని,

***'మనం పుణ్యం చెయ్యడంలేదు, పాపంచెయ్యడంలేదు,***
***ఏదిచెయ్యాలో అదే చేస్తున్నాము'***

అని ముగించాడు గురువు రత్నాంబరుడు. ఇది తన స్వీయ దృక్పథమని, ఎవరు ఏకీభవించినా, ఏకీభవించకపోయినా, తనకు నిమిత్తంలేదని అతడి అభిప్రాయం.

...........

## చిత్రలేఖ నవలలోని పాత్రల తాత్వికత :

*'జీవితంలో జ్ఞానానికి, ఆరాధనకు ఉన్న ప్రాధాన్యతకన్న,*
*జీవితానుభవం పొందడానికే ప్రాధాన్యత ఎక్కువ.*
*గ్రంథపఠనంవల్ల కంటే అనుభవం నేర్పిన పాఠమే*
*అత్యధికం. కాని ఆ అనుభవంలో పడి కొట్టుకుపోతే*
*జీవితం నరకం. పాఠం నేర్చుకుని చక్కదిద్దుకుంటే స్వర్గం.*
*జీవితం ఒక ప్రవాహం. ఒకచోటవేగం,*
*ఒకచోట మందం,ఒకచోట ఊబి, మరోచోట సుడిగుండం,*
*జాగ్రత్త వహించకపోతే మధ్యలోనే ముగింపు.'*

*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 3 )*

ఇవి ఈ నవలలో మహాగురువు రత్నాంబరుడి అభిప్రాయాలు. కనుకనే ఆయన తన శిష్యులైన శ్వేతాంకుడు, విశాలదేవుల నిరువురిని భిన్న మార్గాలలో జీవనం గడిపే బీజగుప్తుడు, కుమారగిరులకు శిష్యులుగా చేశాడు. బీజగుప్తుడు భోగి,కుమార గిరి యోగి.సుఖభోగాలున్నచోటు పాపాలకు నిలయం అంటాడు రత్నాంబరుడు. కనుక భోగలాలసుడైన బీజగుప్తునివద్దే పాపాన్వేషణకు అవకాశం ఉంటుంది. కనుక 'పాపంఅంటే ఏమిటి?' అన్న ప్రశ్నకు మూలకారకుడైన శ్వేతాంకుని అతనివద్ద శిష్యునిగా ప్రవేశపెట్టాడు. కాని కుమారగిరి జితేంద్రియుడైన యోగి కనుక తన ఆశ్రమంలో పాపానికి తావులేదని, ముందు పుణ్యం గురించి పరిచయం చేస్తానని, తరువాత పాపాన్నిగూర్చినువ్వే తెలుసుకుంటావని విశాలదేవునితో అంటాడు కుమారగిరి. వీరిరువురి పరస్పర విరుద్ధ ధర్మాలు ఇందు స్పష్టమౌతాయి.

*'మనిషి ఎల్లప్పుడు విశ్వాసంకోసమే పరితపించాడు తప్ప,*
*సత్యంకోసం కాదంటాడు' ఫ్రెడరిక్ నీషే, అనే తత్వవేత్త.*

*( తత్వశాస్త్రం అంటే ఏమిటి? - శ్రీ సోదుం రామ్మోహన్ పేజి 171 )*

నిజానికి ఒక్క విశ్వాసంవల్ల మాత్రమే ప్రపంచంలో ఇన్ని మతాలు పుట్టుకొచ్చాయి.మతమనేది సంఘంచే సృష్టించబడిందనేది చాణక్యుని విశ్వాసం. మతం రాజనీతి నుండి పుట్టినదని, దీనికి పునాది హేతువాదమని, నమ్మిన అతడు తన రాజనీతిశాస్త్రంలో

చాలాచోట్ల మతధర్మాలను తిరస్కరించాడు. కనుక భగవంతుడు లేడని, అది ఒక ఊహ, కల్పన అని అతడి నమ్మకం.

> ***'యోగి కనులు మూసికొని ధ్యాననిమగ్నుడైతే, ఎట్టయెదుట బ్రహ్మాండమైన శూన్యం ప్రత్యక్షమౌతుంది. ఈ అనంతమైన శూన్యంలోనే సుఖదు:ఖాలు, అనురాగవిరాగాలు, రాత్రింబవళ్ళు, బ్రహ్మమాయలు అనే ద్వంద్వప్రకృతులు సాక్షాత్కరించి, అదృశ్యమౌతూంటాయి. తేజోమయమైన ఈ మిధ్యాజగత్తులో విహరించే మానవుడు దాని ఇంద్రజాలపు మాయావాగురలో తగుల్కొని, వెలికిరాలేక సతమతమౌతాడు. కాని యోగి తన యోగసాధనద్వారా, తన అస్తిత్వానికి కారణమైన మహాశక్తితో తాదాత్మ్యంకోసం ప్రయత్నించి ముక్తిని సాధిస్తాడు.'*** అంటాడు కుమారగిరి.
> ***( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 21 )***

నాటి రాజసభలో చాణక్యునికి వ్యతిరేకంగా మోక్షానికి కారణమైన ఈ భగవత్స్వరూపాన్ని తన ఇంద్రజాలశక్తిచే ప్రజలకు చూపి అదే సత్యమని, భగవంతుడని, వారిని ,చక్రవర్తి చంద్రగుప్తునికూడా భ్రమింపచేశాడు కుమారగిరి. కాని అతడికంటె మానసిక శక్తి అధికంగాగల చిత్రలేఖ, నాస్తికుడైన మంత్రి చాణక్యుడు ఈ మాయకు లోబడలేదు. ఫలితంగా చిత్రలేఖవల్ల అతడి ఇంద్రజాలం బయటపడి భంగపడ్డాడు. భగవంతుడు ఒక ఊహ, కల్పన. అది కుమారగిరి చేతిలో విశ్వాసంగా మారింది.

> ***'ఏదైనా ఒక వాదాన్ని నమ్మాలేకాని మేధావి దానిని సమర్ధించుకోవడానికి ఎన్నివాదాలనైనా సృష్టిస్తాడు. కాని తనమీద తనకు గొప్ప ఇంటలెక్చువల్ హానెస్టి వున్నవాడు మాత్రమే కారణాన్ని బట్టి నమ్మకం ఏర్పరచుకుంటాడు' అంటారు శ్రీ గుడిపాటి వెంకటాచలం. ( చలం .. మ్యూజింగ్స్ )***

కాని చిత్రలేఖ, చాణక్యుడు గొప్ప మానసికశక్తి, ఇంటలెక్చువల్ హానెస్టి వున్నవాళ్ళుకనుక అతడి ఇంద్రజాలానికి లోబడలేదు. మత విశ్వాసాలను తిరస్కరించి, హేతువాదంతో రాజనీతిని రూపొందించినవాడు చాణక్యుడు, ప్రత్యక్షంగా కనిపించేదే సత్యమని,శూన్యమనేది భ్రమ, కల్పన అని నమ్మినవ్యక్తి చిత్రలేఖ. ఇరువురు తమ వాదాలను బలంగా నమ్మినవారే. ఇంద్రియనిగ్రహం పేరుతో కోరికలు చంపుకోవడం ఆత్మహననమే

అంటుంది చిత్రలేఖ. కాని కోరికల నణచుకోవడం సముచితంకాదని కుమారగిరి అంగీకరించాడు. కాని కోరికలు అసలు పుట్టకుండాచేసుకోవడం ఉత్తమమని అతడి వాదం.

నిజానికి తాత్వికత కూడా ఒక శాస్త్రమే! దానికి ప్రపంచమే ప్రయోగశాల, మానవులే పరికరాలు.ఊహలు, మిధ్యనుంచి ఇది ఆవిర్భవించింది. తాత్వికులేకాదు, శాస్త్ర వేత్తలు కూడా ఊహకి, కల్పనకి ప్రాధాన్యమిచ్చారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్....

*'కల్పనాశక్తి జ్ఞానంకంటె ముఖ్యమైనది,.ఎందుకంటె జ్ఞానం పరిమితమైనది, కల్పనాశక్తి యావత్ ప్రపంచానికి పరివ్యాప్తి చెందేది. కల్పన శాస్త్రీయపరిశోధనలలో వాస్తవభాగం.' అన్నాడు.*

*( తత్వశాస్త్రం అంటే ఏమిటి? - శ్రీ సోదుం రామ్మోహన్ పేజి 171 )*

కల్పనాశక్తి అంటే ఇంద్రియగతమైన అనుభవాన్ని మేధోగతమైన అనుభవానికి కలిపే పద్ధతి.

తత్వజ్ఞానం కూడా ఒక శాస్త్రమే అనుకుంటే, భౌతికమైన విషయాల పరిశీలనలో శాస్త్రజ్ఞుని దృక్పథం వేరు, తాత్వికుని దృక్పథంవేరు. తాత్వికుడంటే స్వాప్నికుడు. కాని ఇద్దరూ తార్కిక సమన్వయానికే కృషిచేస్తారు. కాని శాస్త్రజ్ఞుని దృక్పథానికుండే స్పష్టత, తాత్వికుని దృక్పథానికుండదు. ఎందుకంటే ఇది ఊహ,కల్పనలనుండి ఆవిర్భవించింది కాబట్టి. శాస్త్రీయదృక్పథం ద్వారా సాధించిన ఫలితాలను విషయాలను ప్రయోగశాలద్వారా పరిశీలించి శాస్త్రజ్ఞుడు యదార్ధాన్ని గ్రహించవచ్చు. అంతేకాదు, ఇది ఎందరు శాస్త్రజులు ఎన్నిసార్లు పరిశీలించినా అదేఫలితం వస్తుంది. కాని తాత్విక దృక్పథం అలా వుండదు. దీనికి ప్రపంచమే ప్రయోగశాల, మనుషుల తత్వాలే పరికరాలు. కనుక ఎంతమంది ఎన్నిసార్లు మానవులతత్వాన్ని పరిశీలిస్తే మానవుల మనస్తత్వాలలోని వైరుధ్యంవల్ల అంత భిన్నమైన ఫలితాలు వస్తాయి. ప్రపంచంలో ఇన్నిమతాలు మునుగడ సాగించడానికి కారణం ఇదే!

ఈ వైరుధ్యమే చాణక్యుడు, కుమారగిరిల వాదనలోనూ కనిపిస్తుంది. చాణక్యుడు రాజనీతి శాస్త్రవేత్త, కుమారగిరి తాత్తికుడు. చాణక్యుడు భావం యదార్థం, కుమారగిరి భావం కల్పన. నిజానికి తాత్వికతలలోని వైరుధ్యంవల్లే ప్రపంచంలో ఇన్నిమతాలు అవిర్భవించాయి. అందుకే తాత్వికత తన ఉనికి కోసం భ్రమని ఆశ్రయించింది. అంటే కుమారగిరి ఇంద్రజాలాన్ని ఆశ్రయించాడు. చిత్రలేఖ శాస్త్రీయపరిజ్ఞానం ముందు చాణక్యుని రాజనీతి శాస్త్రపరిజ్ఞానంముందు అతడు భంగపడ్డాడు.

తాత్వికత భావవాదమని, భౌతికవాదమని రెండు విధాలు.భావవాదం అలౌకికతకు, మోక్షమార్గానికి దారిచూపితే, భౌతకవాదం వాస్తవికతను అర్థంచేసుకోవడానికి ఉపకరిస్తుంది. వీరిలో కుమారగిరి భావవాదానికి, చాణక్యుడు భౌతికవాదానకి ప్రతీకలు. భావవాదులకు వస్తువుకు మూలం భగవంతుడైతే, భౌతికవాదుల్లో వస్తువుకుమూలం మనిషి. అయితే వీరిరువురికి భిన్నగా చిత్రలేఖ జీవితానికి సుఖభోగాలే ప్రధానమనుకున్న లౌకిక వాది.

*' మనకు గతంతోనూ, భవిష్యత్తుతోనూ ప్రమేయంలేదు.*
*మనం వర్తమానంలోనే జీవిస్తున్నాం '*
*అని బీజగుప్తునితో ఆమె మాటలే నిదర్శనం.*
*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట.7)*

నిన్నరాదు, రేపులేదు, నేడునిజం ఆదే ఆమెతత్వం. ఆమెమాటలలో చెప్పాలంటే ' నిన్నటి స్మృతి, రేపటి చింత ఆమెకులేవు' గతంతోనూ, భవిష్యత్తుతోనూ నిమిత్తంలేక వర్తమానంలో జీవిస్తుంది. శూన్యం నుండి వచ్చినసృష్టి శూన్యంలోకి లయం చెందుతుందని, అదే జీవితలక్ష్యమంటాడు కుమారగిరి. అసలు శూన్యమనేదే భ్రమ, కల్పన అని, ప్రాణమయజగత్తులో మావుడు జన్మించింది కర్మాచరణకు, జీవితంలోని కష్టనిష్ఠూరాలను ధైర్యంతో ఎదుర్కోవడానికేగాని, పిరికితనంతో పలాయతుడవ్వడానికి కాదంటుంది చిత్రలేఖ. 'భోగి సుఖమే యోగిదు:ఖం' కనుక తపస్సు యొక్క పరమార్థం ఆత్మ సంహననమేని ఆమె కుమారగిరిని పరిహసించింది. తన తర్కంతో వితండవాదంతో మారుపలుకు లేకుండా చేసి, చివరగా ' మీ పవిత్ర పాదపద్మాలకు ఈ నర్తకి యిచ్చే ప్రణామాలు స్వీకరించండి ' అంటూ కుమారగిరికి నమస్కరించడం ఆమె అఖండ మేధాశక్తికి, బుద్ధిచాతుర్యానికి నిదర్శనం.

*'ప్రతివ్యక్తి కొన్ని సిద్ధాంతాలు ప్రతిపాదించుకుని, వాటిని విశ్వాసంతో*
*అనుసరిస్తాడు.తనొక్కడే సన్మార్గంలో నడుస్తున్నానని, దానికి భిన్నంగా*
*ప్రవర్తించేవారంతా తప్పుతోవలో నడుస్తున్నారని విశ్వసిస్తాడు.'*
*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట.* 40 )

అంటుంది చిత్రలేఖ. నిజానికి చిత్రలేఖ, కుమారగిరి ఇరువురు ఈ భావంతోవున్నవారే! చిత్రలేఖ. కుమారగిరిని తనవాదంతో జయించింది. కానీ కుమారగిరి ఓడిపోలేదు. ఆమె శృంగారానికి, సౌందర్యానికి లొంగిపోయాడు, కుమారగిరి అలౌకిక శక్తి

సంపన్నుడు, అసమాన్య ప్రతిభకలవాడు, తనకంటే అధికుడు. అట్టివానిని తన అందంతో, వాక్చాతుర్యంతో అతడిని అధిగమించి తన పాదాక్రాంతుణ్ణి చేసుకుంది చిత్రలేఖ. ఆమె మాయలో, భ్రమలో పడ్డాడు కుమారగిరి. ఇంతటి కఠోరతపస్సాధన చేసినమహాయోగి పతన మయ్యాడు. స్త్రీ అనేది తమస్సులాంటిదని, మాయామోహాలకు నిలయమని, తేజోమయమైన విజ్ఞానప్రపంచంలో స్త్రీకి స్థానంలేదని చెప్పిన కుమారగిరి ఆమెకు దాసోహమన్నాడు. ఆమె నర్తకి, అతడు సన్యాసి. ఆమెది శృంగారమయప్రపంచం, ఇతడిది తపోమయజగత్తు. పర స్పర విరుద్ధమైన దృక్పథాలమధ్య కలయిక అసంభవం. ఒకవేళ కలసినా అది తాత్కాలికం, మాయ, వ్యామోహం. పతనానికి కారణం. కనుక తాత్వికత అనేది సిద్ధాంత, అనుభవాల సమన్వయంతోనే సాధించాలి తప్ప అనుభవానికి నిలబడలేని సిద్ధాంతం, తత్వం వ్యర్థం. సుఖదు:ఖాలను సమభావంతో స్వీకరించడం, తానునమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలోనూ చూపేతత్వం కొంతవరకు బీజగుప్తునిలోనే కనిపిస్తుంది.

బీజగుప్తుని తత్వం వీరిరువురికి భిన్నమైనది. వ్యక్తి చేసే తప్పొప్పులకు కారణం పరిస్థితుల ప్రభావమేనంటాడు బీజగుప్తుడు. వ్యక్తి జయాపజయాలు నిర్ణయింప బడేది ప్రపంచ రంగస్థలంమీదనేకాని, నిర్జనాశ్రమవాటికల్లో కాదంటాడు. స్వతహాగా వీరుడు సామంతరాజు అయినఆతని ధైర్యస్థైర్యాలు జీవితంలోని కష్టనష్టాలను ఎదుర్కోగల ధీరత్వం అతడి మాటల్లో కనిపిస్తుంది. .వ్యక్తి ఆలోచన అనేది అది పుణ్యమైనా, పాపమైనా అది కర్మా చరణకు సాధనమని, ఆలోచనకు పాపపుణ్యాలుండవని, అ కర్మాచరణలోనే పాపపుణ్యాలు నిర్ణయింపబడతాయంటాడు. నిజానికి బీజగుప్తుడు లోకాన్ని, మానవతత్వాన్ని కుమారగిరి, చిత్రలేఖలకంటె అధికంగానే గ్రహించినవాడు. కనుకనే కుమారగిరిపై చిత్రలేఖ గెలుపు, గెలుపుకాదని ఘోర పరాజయమని, నిజానికి ఇద్దరూ ఓడిపోయారని అతడి భావం.

***' నే నీరోజు సాధించాననుకున్న విజయం విజయంకాదు. అది***
***నా పరాజయం, కుమారగిరి నా జీవితాన్ని పూర్తిగా మార్చివేశాడు '***
***( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 83 )***

అని చిత్రలేఖే శ్వేతాంకునితోచెప్పడం గమనార్హం . బీజగుప్తుడు దీనిని ముందే గ్రహించడం అతడి అద్వితీయ మేధాశక్తికి నిదర్శనం. ఆమె విజయాన్ని అంగీకరించక పోవడంలోనే ఆమె పరాజయం తెలుస్తుందంటాడు బీజగుప్తుడు. చిత్రలేఖ అసమాన్యమైన ప్రజ్ఞతోబాటు అసమాన సౌందర్యరాశి, కుమారగిరి విద్వాంసుడు, నిష్ఠాగరిష్ఠుడైనయోగి.

అతడుకామాన్ని, స్త్రీని ద్వేషిస్తే, చిత్రలేఖకు ఈ జపతపాలపై నమ్మకంలేనిది. అతడిది తపోమయజీవితం, ఈమెది ఆత్మవిశ్వాసం. కాని ఇద్దరూ అహంకారపూరితులే! తమలోని ఈ అహంకారాన్ని సమర్థించుకోవడానికి ఇద్దరు తమకు పూర్తిగా విభిన్నమైన, విరుద్ధమైన మార్గాలను అవలంబించారు. ఇరువురు పరస్పర ఆకర్షణలోపడి, అదే ప్రేమ అని నమ్మి తమ జీవితపథాలను తారుమారు చేసుకున్నారు. తమ అసహజ ప్రవర్తనచేత ఇరువురు త్వరలోనే తమ వ్యక్తిత్వాలను, ప్రత్యేకతను కోల్పోతారని ముందేగ్రహించడం బీజగుప్తుని గొప్పదనం.

*'మానవుడు స్వతంత్రాభిలాషి. కాని అడుగడుక్కి పరిస్థితుల*
*శృంఖలములకు బద్ధుడైవుంటాడు. మానవుడు ఆ పరిస్థితులకు*
*బానిస కానప్పుడే విజయం సాధ్యమవుతుంది. మంచిచెడ్డల తారతమ్య*
*విచక్షణలో విషమపరిస్థితులలో, నిర్విరామపోరాటంచేస్తూ విజయం*
*సాధిస్తాడు. చిత్రలేఖ పరిస్థితుల విషవలయంలో చిక్కుకుంది.*
*ఆమెజీవితంలో కుమారగిరి ప్రవేశించడం ఆమెకు వినాశహేతువు.*
*అలాగే ఆమె ఆగమనం కుమారగిరి జీవితానికి పతనకారణం.*
*దురదృష్టవశాత్తు వారిరువురు ఒకరిజీవితాలలోకి మరొకరు హద్దుమీరి,*
*వాళ్ళ భవిష్యజ్జీవితానికి ముప్పుతెచ్చుకోవడానికే ప్రవేశిస్తున్నారు.*
*ఇప్పుడు వాళ్ళకి భగవంతుడే శరణ్యం'* అన్నాడు బీజగుప్తుడు.
*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 89 )*

చివరకు అతడి మాటలే యదార్థాలయ్యాయి. శ్వేతాంకునితో అతడు పలికిన ఈమాటలు మానవజీవితాలపై, మానవస్వభావాలపై,బీజగుప్తునికిగల స్పష్టమైన అవగాహనకు, అద్వితీయ మేధాశక్తికి సంకేతం. బీజగుప్తుని తార్కికదృష్టి చిత్రలేఖకంటె, కుమారగిరికంటె విలక్షణమైనది, విభిన్నమైనది, యదార్థమైనదికుడా!

నిరంతర పరివర్తనతో కూడుకున్న ఈ ప్రపంచంలో ఒకవస్తువు మార్పుకు లోనవ్వడం అస్వాభావికవిషయంకాదంటూ చిత్రలేఖ తనలో కుమారగిరివిషయంలో కలిగిన మార్పును సూచించింది.

*'ప్రేమ అనేది ఆత్మసంబంధికాని, ప్రకృతిసంబంధికాదు.*
*ప్రకృతికి సంబంధించిన విషయం కామం.*
*ఈ కామప్రవృత్తి భౌతికగుణం, బాహ్యశరీరానికిమాత్రమే*
*సంబంధించినది. కామంయొక్క లక్ష్యం మాంసలమైన*
*శరీరసుఖం. నశ్వరమైన ఈ మాంసాన్ని ప్రకృతి*

***తన అపార కారుణ్యంతో సుందరరూపంగా మలచింది.***
***ప్రేమఅనేది ఆత్మసంబంధి. ఆధ్యాత్మికమైనది.'***
***( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 98 )***

కనుక పరివర్తన అనేది ప్రకృతి ధర్మమేకాని, అది ఆత్మకువ ర్తించదంటాడు బీజగుప్తుడు. కామరహితమైన ప్రేమ అజరామరమైనది, నిష్కల్మషమైనది, కనుక బీజగుప్తుని ప్రేమ స్వచ్ఛమైనది, యదార్థమైనది, ఇది కుమారగిరిలోనూ, చిత్రలేఖలోనూ కూడా లేనిది. ఒక్క బీజగుప్తునిలోనే వున్నది.కనుకనే బీజగుప్తుని తాత్వికత చిత్రలేఖకంటె, కుమారగిరికంటె భిన్నమైనది.

మానవస్వభావము, సంఘంలో మానవుడు ప్రవర్తించే విధానము, మానవుడు గుర్తించిన సాంఘిక విలువలు,ఇవన్నీ మానవుడు గుర్తించిన సంఘాన్ని బట్టి వుంటాయి. సంఘనిర్మాణంగూర్చి, సాంఘికమైన కార్యకలాపాలనుగూర్చి, అనుభవమైన సత్యాల ద్వారా పరిశీలించి, వాటి ఆధారంగా సాంఘికవ్యవస్థల తీరు, వివిధ సంఘాలలో వివిధరకాలుగా ఎందుకుంటాయో గమనించవచ్చు. ఆశ, నిరాశ మానవజీవితంలో తప్పనిసరి. మనిషి బ్రతకాలంటే, ఇతరులతోటేకాదు, తనతోటి తనూ నాటకం ఆడాలి. ఈ నవలలో చిత్రలేఖ ప్రవర్తించినతీరు ఇదే! సంఘంలో మానవునిగా, జీవించడంలో ఎవరికివారు తమ అస్తిత్వాన్ని పొందగలగడమే నిజమైన ఆధ్యాత్మికత! అంతేకాని, తత్వజిజ్ఞాస వల్లకాని, సాధనవల్ల కాని కాదు. అస్తిత్వ విశిష్టతచేత సర్వసందేహ నివృత్తి పొందడమే ఆధ్యాత్మికత. ఒకవ్యక్తిలో కాని, సంఘంలోకాని చతుర్విధ పురుషార్థాలలో ఏదిఆధిక్యతను ప్రదర్శించినా, అది తాత్కాలికమే! చిత్రలేఖ, కుమారగిరి, బీజగుప్తుడు వీరు తృతీయపురుషార్థమైన కామానికి ఆధిక్యమిచ్చినా, అది తాత్కాలికమేఅయి, దానివల్ల మనస్పర్థలు, వైషమ్యాలకు కారణమయ్యింది. వీటికి పరిపూర్ణత, సఫలత, అంతిమస్థితి, ఆధ్యాత్మికతలో మాత్రమే! కనుక నవల చివరిలో వీరు ముగ్గురూ అట్టి ఆధ్యాత్మికతనే పొందారు.

..............

# చిత్రలేఖ నవలలోని పాత్రల మానవ స్వభావచిత్రణ

**చాణక్యుడు :**

చాణక్యుడు గొప్ప రాజనీతిజ్ఞుడు. ఇతడికి కౌటిల్యుడని నామాంతరం. తనకు జరిగిన అవమానానికి నందవంశంపై కక్షగట్టి, దానిని నిర్మూలనచేసి, మౌర్యసామ్రాజ్యస్థాపనకు కారకుడు. నాస్తికుడైన ఆతడు తన సమకాలీన సమాజానికి, రాజరికవ్యవస్థకు అనుగుణంగా ' అర్ధశాస్త్రం ' పేరుతో గొప్ప రాజనీతి శాస్త్రాన్ని రచించాడు.అందులో ఆయన పెక్కుచోట్ల భగవంతుడిని, మతధర్మాలను తిరస్కరించాడు. దానికికారణం మతమనేది సంఘంచే సృష్టింపబడిందనేది అతడి నమ్మకం.

*'మతమనేది దైవస్థాపితమని, రాజనీతికేకాక, సర్వమానవ*
*విశ్వాసాలకు, సృష్టి సూత్రాలకు,మూలభూతమని*
*జనసామాన్యంలో ఒక అంధవిశ్వాసముంది....*
*మతం రాజనీతినుంచి పుట్టినదని నా నమ్మకం....*
*ఈ రాజనీతిశాస్త్రానికి పునాది హేతువాదం,తర్కం.*
*మతానికిపునాది-సంపూర్ణాధికారికమైన నిశ్చలమైన విశ్వాసం....*
*ఒక్కొక్కప్పుడు మతవిశ్వాసాలకు భిన్నంగా వెళ్ళి*
*సంఘక్షేమం సాధించవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చు.*
*అందువల్ల మతస్వరూపం గుర్తుపట్టడానికి వీలులేనంతగా*
*మారిపోక తప్పదు.'*

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట 49 )

అంటాడు చాణక్యుడు. భగవంతుడు ఆదిమధ్యాంతరహితుడు. భగవంతుడు మానవుని అంతరాత్మద్వారా మతాన్నిసృష్టించాడు. భగవంతుని బాహ్యస్వరూపమే మతం. భగవంతుడు సత్యమైతే, మతంమీద నమ్మకంలేకపోవడం, భగవంతునిమీద, సత్యంమీద నమ్మకంలేకపోవడమేనంటాడు కుమారగిరి.

మరి మతాన్ని సృష్టించినదెవరు ? ఇది చాణక్యుని ప్రశ్న. ఆ భగవంతుని చూసినవారెవరూలేరని,దైవస్వరూప సందర్శనం మానవదృష్టికి అగోచరమని, ఈ విశాలవిశ్వాన్ని సృష్టించిన భగవంతుడు అల్పమైన మానవుని భావంలో ఎలా ఇమడగలడని, కనుక భగవంతుడనేవాడు లేడని, వానికై నిరంతర జపతపోకర్మలు శుష్కప్రయాస అని అతడివాదం.

*'నువ్వూ,నేనూ ఆరాధించే భగవంతుడు వేరు,*
*నిజమైన భగవంతుడు వేరు,*
*నువ్వూ,నేనూ పూజించేది మిథ్యాదైవాన్ని'*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు*-పుట. 51 )

అని కుమారగిరి వాదాన్ని ఖండించడంలో అతడు వ్యతిరేకించేది భగవంతుణ్ణి కాని భగవత్తత్వాన్ని కాదన్న విషయం స్పష్టం. మనంపూజిచేది భ్రాంతిపూర్వక కల్పనను, సంఘం స్వీయప్రయోజనాలకోసం సృష్టించుకున్న భగవంతుణ్ణి, అని అతడి నమ్మకం. కాని కుమారగిరి అక్రమంగా, కపటతంత్రంతో తన ఇంద్రజాలంతో దివ్యతేజోమయమైన జ్యోతిస్వరూపాన్నిచూపి అదే భగవత్స్వరూపమన్నాడు. చక్రవర్తికి, ప్రజలందరకు కనిపించిన ఆ భగవత్స్వరూపం సామాన్య మానవులకంటె సంకల్పబలం అధికంగాకల చాణక్యునికి కనిపించలేదు., చిత్రలేఖకూ కనిపించలేదు. చిత్రలేఖ కుమారగిరి మోసాన్ని బయటపెట్టడంతో అంతవరకు అసత్యమాడుతున్నాడని ప్రజలచేభావింపబడిన చాణక్యుడు, తనఅవమానానికి, అపఖ్యాతికి కారణమైన కుమారగిరిని శిక్షించే అధికారం, కుమారగిరి కుతంత్రాన్ని బయటపెట్టి తన విజయానికి కారణమైన చిత్రలేఖకే ఇచ్చాడు .

*'సంఘంవేటిని నిషేధిస్తుందో ఆ విషయాలను మానవుని*
*అంతరాత్మ పాపకర్మలక్రింద పరిగణిస్తుంది. కనుక మానవుని*
*అంతరాత్మకు స్వయం ప్రతిభ, ప్రత్యేక వ్యక్తిత్వమనేవి లేవు.*
*సంఘంయొక్క భావనాదృష్టి ఫలితమే అంతరాత్మ.'*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు*-పుట. 52)

స్థలాని, కాలాన్ని ఆధారంగా చేసుకుని సంఘం రూపురేఖలు, నైతికవిలువలు మారిపోతూవుంటాయని, ఒకకాలపు ధర్మాన్ని, తదనంతరకాలంలో సంఘం నిషేధిస్తుందని, అది ఆకాలానికి పాపమౌతుందని, కనుక కాలానుగుణంగా పాప పుణ్యాల నిర్వచనాలే మారిపోతూవుంటాయని చాణక్యుని నమ్మకం. సంఘంయొక్క భావనాఫలితమే మానవుని అంతరాత్మ., కనుకనే అతడు తన రాజనీతిశాస్త్రంలో మానవసంఘానికి అంతటి ప్రాధాన్యత నిచ్చాడు. ఇంతటి నాస్తికభావాలు కలవాడు కనుకనే సకలప్రజలకు, సంఘప్రయోజనాలకు, అనుగుణంగా, వైవిధ్యంగల మతవిశ్వాసాలకు వ్యతిరేకంగా తన రాజనీతి శాస్త్రాన్ని రచించ గలిగాడు. ఆ నవలలో చాణక్యుని పాత్ర వాని స్వభావానికనుగుణంగా చిత్రింపబడింది.

...............

**విశాలదేవుడు :**

'పాపం అంటే ఏమిటి గురుదేవా? ' అన్నది విశాలదేవుని ప్రశ్నకాదు. ఆ ప్రశ్నపై అతడికి కలిగింది జిజ్ఞాస, కుతూహలంకాదు. విశాలదేవుడు మహాగురువు రత్నాంబరుని శిష్యుడు, బ్రాహ్మణుడు. సాత్వికత బ్రాహ్మణుని సహజగుణం. తన స్వభావానికి తగినట్లు నవలలో వాని ప్రవర్తనకూడా నర్మగర్భంగానూ, తొణకని నిండుకుండగాను వుంటుంది. ఎంతలోకజ్ఞానం, విషయపరిజ్ఞానం కలిగివున్నా రత్నాంబరునిలో ఎంతటి వినయ విధేయతలు,సౌమ్యత, అణకువ కలిగివున్నాయో అంతటిగురువుకు తగిన శిష్యుడు విశాలదేవుడు.

రత్నాంబరుడు, తన దృష్టిలో తనకంటె అధికంగా విషయపాటవాలున్న తన శిష్యుడు కుమారగిరివద్ద శిష్యునిగా విశాలదేవుని చేర్చాడు. కోరికలనణచుకోవడం సముచితంకాదుకనుక, అసలు కోరికలే లేకుండా చేసుకోవడం ఉత్తమమంటాడు కుమారగిరి. ' కోరికలను చంపుకోవడం మానవప్రకృతికి విరుద్ధం, మానవజన్మ కర్మాచరణకోసం, సహజప్రకృతికి విరుద్ధంగా కామరహితంగా జడత్వంతో జీవించడం వ్యర్థం' వంటి అనేక సందేహాలను కుమారగిరి వద్ద శిష్యరికంలో వాని తార్కికశక్తితో నివృత్తి చేసుకున్నాడు విశాలదేవుడు.

కుమారగిరిలో ఒక మహాపురుషుణ్ణి దర్శించాడు. తాను వానికి తగిన శిష్యునిగా భావించాడు. కాని ఒకనాటి రాత్రి బీజగుప్తునితో తమ ఆశ్రమానికి వచ్చిన చిత్రలేఖ ఐహికపరమైన కోరికలకు, ఇంద్రియనిగ్రహంతో తపస్సాధనకు సంబంధించిన చర్చలో తనగురువుతో సమానంగా వాదించిన ఆమె వాదనకు ముగ్ధుడయ్యాడు. తాను తన గురువును కోరికల విషయంలో దేనిని ప్రశ్నించాడో ఆ కోరికలే శృంగార రసాధిదేవతగా అతడిముందు సాక్షాత్కరించిన మూర్తి చిత్రలేఖ.

జితేంద్రియత్వం,కఠోర తపస్సాధన, బహువిషయ పరిజ్ఞానం, వాదనాపటిమ, స్వల్పలోకానుభవం కుమారగిరిని అహంకారపూరితుణ్ణి చేసాయి. అంతకంటె మానసికబలం, వాదనాపటిమ వున్న చిత్రలేఖ అతడిని తన వాదనతో పరాజితుణ్ణి చేసింది. కాని అతడిపట్ల వ్యామోహంతో ఆమె వానివద్దకు తపోదీక్ష తీసుకోవడానికి వచ్చింది. కాని తన గురువు ఆమెపట్ల ఆకర్షితుడుకావడం విశాలదేవునికి ఇష్టంలేదు. వారిద్దరిమధ్య ప్రవేశించి వారిద్దరిచేత తిట్లుతిన్నాడు. చిత్రలేఖ, కుమారగిరుల మధ్య వాని ప్రవేశం ఎలాంటిదంటే చిత్రలేఖ మాటలలో

***' మధుపాత్రలోని ఆసవం గ్రుక్కెడైనా త్రాగకముందే***
***పెదవులవద్దనుండి, పాత్ర తటాలున లాగివేయబడింది.'***

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట. 75 )

మృత్యుంజయుని ఇంట విందు సందర్భంలోనూ చిత్రలేఖ కుమారగిరి వద్ద అదే ప్రస్తావన తెచ్చింది, తనను శిష్యురాలిగా చేసుకొమ్మని..! తనవైపుచూసిన గురువు పైకూడా విశాలదేవునిదిఅదే నిశ్చలమైనచూపు, అతడి అయిష్టత. అతడిచూపే కుమారగిరి ఆమెను శిష్యురాలిగా తిరస్కరించేలా చేసింది. మృత్యుంజయుడు ' చిత్రలేఖది నిర్మల హృదయం' అన్నప్పుడుకుడా కుమారగిరి విశాలదేవునివైపు అదేచూపు. నవలా రచయిత విశాలదేవుని పాత్రను కుమారగిరి మదిలో చెలరేగే సంచలనాలకు, సంక్షోభాలకు, కల్లోలా లకు ప్రతీకగా చిత్రించాడు. కుమారగిరి విశాలదేవుని ఆంతర్యాన్ని గ్రహించికూడా తనప్రమే యంలేకుండానే చిత్రలేఖకు లొంగిపోయాడు. ఆమెకు దీక్ష ఇవ్వడానికే సిద్ధపడ్డాడు. ఆమె కోసం ఆ రాత్రికే కుటీరాన్ని నిర్మించాలేమో నన్నది విశాలదేవుని ప్రశ్న. అధిక తపస్సం పన్నుడైన తన గురువు ఆమెవల్ల తన కళ్ళముందే పతనంకావడం, తానుదుర్బలుడనని ఒప్పుకోవడం, తన ఆశ్రమంలో పాపాన్ని దర్శించే అవకాశం దొరికిందనడం, మొదలైన కుమారగరి మాటలేవీ అతడికి ఇష్టంకావు. .అందుకే ఆ ప్రశ్నలోని ఆంతర్యం కుమారగిరికి పరిహాసంగానే కనిపించింది. విశాలదేవుని గురువు ఆగ్రహానికి గురిచేసింది.

నిజానికి చిత్రలేఖ కుమారగిరి ఆశ్రమానికిరావడం విశాలదేవునికి యిష్టం లేదు.అతడి చూపులలో కుమారగిరికి ఆ విషయం చాలాసార్లు స్పష్టమయ్యింది. చిత్రలేఖ, కుమారగిరులకలయిక వారిపతనానికి దారితీస్తుందని అతడు ముందేఊహించాడు. చివరకు చిత్రలేఖ, కుమారగిరి ఆశ్రమానికి వచ్చి తప్పుచేశానని పశ్చాత్తాపంతో ఉన్నప్పుడు, సమయో చితంగా ఆమె ఆశ్రమం విడిచి వెళ్ళడానికి దోహదంచేశాడు. అతడు చిత్రలేఖతో ....

> *'...నిజానికి నీ వ్యక్తిగత విషయాలలో నేనుచూపుతున్న ఔత్సుక్యం గురుదేవుల జీవితం గురించి, నేను పడుతున్న ఆందోళనను తెలియజేస్తుంది. ఈ నా ఆరాటం స్వాభావికమైనది. సముచితమైనది. ... మీరాకతో క్రమంగా ఈ ఆశ్రమంలోని ప్రశాంతవాతావరణం , పవిత్రత లోపిస్తున్నాయన్నవిషయం మీకు బాగా తెలుసు. ఈ ఆశ్రమం ఒక సమిష్టి కుటుంబంలాంటిది. ఇందులోని ప్రతీవ్యక్తికి మరోవ్యక్తిచేసే ఉచితానుచిత కార్యాలను వ్యాఖ్యానించడానికి,అవసరం వస్తే జోక్యం కలిగించుకోవడానికి అధికారం వుంది.'* అన్నాడు.

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-* పుట. 234 )

కనుకనే జోక్యంచేసుకున్నాడు విశాలదేవుడు. ఆమెకోసం కాకపోయినా పతనమైన తన గురువును ఉద్ధరించడానికి పాటలీపుత్రంవెళ్ళివచ్చాడు. కుమారగిరి చిత్రలేఖను లొంగ

దీసుకోవడానికి ఆమెతో ***'బీజగుప్తుడు యశోధరను వివాహమాడాడని'*** చెప్పిన విషయం అబద్ధమని, బీజగుప్తుడామెనుమరిచిపోలేదన్న నిజాన్ని చెప్పాడు. చిత్రలేఖను ఆశ్రమం విడిచిపోయేలాచేసి, ఆమెను, తద్వారా తనగురువును, ఆశ్రమ ప్రశాంతతను కాపాడాడు.

విశాలదేవుడు 'తన ఆశ్రమంలో పాపానికి తావులేదన్న ' కుమారగిరిలోని అహంకారంతోబాటు అతడి ఔన్నత్యాన్ని దర్శించాడు, చిత్రలేఖ సాంగత్యంలో పతనమైన తరువాత ఆ ఆశ్రమంలోనే అతడి పాపాన్ని కూడా దర్శించాడు. స్త్రీ సాంగత్యంవల్ల నిష్ఠా గరిష్ఠుడైన ఒకయోగి తత్వ విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏవిధంగా పతనమౌతాడో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు.అందుకే అతడిదృష్టిలో కుమారగిరి పుణ్యాత్ముడే! చిత్రలేఖవల్లే పాపంచేశాడు. నర్మగర్భంగా మాట్లాడడం, మనసులోనిభావాలను కనులద్వారా పలికించడం, సమయోచితమైన సంభాషణ, ప్రవర్తనలతో ఈ నవలలో విశాలదేవునిది ఒక ఉదాత్తమమైన పాత్ర.

.........

...........

## రత్నాంబరుడు :

బహుగ్రంథపఠనం, విషయపరిజ్ఞానం, అపారలోకానుభవం వున్నప్పటికి తనది అల్పజ్ఞానమనిన వినయ సద్గుణవంతుడైన మహాగురువు రత్నాంబరుడు. సమకాలికులైన శ్వేతాంకుడు, విశాలదేవుడు వానిశిష్యులు. సమకాలీనత లేకపోయినా బీజగుప్తుడు, కుమారగిరి కూడా వానిశిష్యులే! 'పాపం అంటే ఏమిటి?' అన్న శ్వేతాంకుని ప్రశ్నకు సమాధానంచెప్పడం తనకు సాధ్యంకానిదని, అది లోకానుభవంవల్ల మాత్రమే తెలుసుకోవాలని చెప్పి క్షత్రియుడైన శ్వేతాంకుని భోగి, క్షత్రియుడైన బీజగుప్తునివద్ద, బ్రాహ్మణుడైన విశాలదేవుని బ్రాహ్మణుడైన మహాయోగి కుమారగిరివద్ద శిష్యులుగా ప్రవేశపెట్టడంలోనే వాని విషయ పరిజ్ఞానం స్పష్టమౌతుంది. ఒక సంవత్సరకాలం తరువాత తిరిగి ఈ ఆశ్రమంలోనే కలుసుకుందామన్నాడు. ఒక్క గ్రంథపఠనంవల్ల మాత్రమే మనిషి జ్ఞానాన్ని సంపాదించలేడన్నది అతడికి అనుభవం నేర్పిన పాఠం.

ప్రపంచంలో సుఖభోగాలున్నచోటే పాపాలకు నిలయమని వాని అభిప్రాయం. అది బీజగుప్తుని నిలయమేనని, నమ్మి శ్వేతాంకుని వానికి శిష్యునిగా చేసి, అదే తనకిచ్చే గురుదక్షిణ అని వానితో చెప్పాడు. అట్లే తనది అల్పానుభవమని, లౌకిక విషయాలలో కొట్టుమిట్టాడుతున్నానని, తానింకా సంపూర్ణ పరిజ్ఞానాన్నిసాదించలేకపోయానని తనకంటె కుమారగిరే అధికుడనిచెప్పి విశాలదేవుని వానికి శిష్యుని చేశాడు. లోకజ్ఞానం అది గ్రంథాలవల్లకాని, లోకానుభవం వల్లకాని అది అనంతమైనది, ఎంతనేర్చినా సంపూర్ణత లేనిది. అందుకు తనవద్దలేని జ్ఞానం, తన శిష్యులవద్దే వుందని, తనకంటే వారు అధికులని భావించడంలో వాని వినయశీలత స్పష్టమౌతుంది. ఎంతగురువైనా అతడూ నిరంతర విద్యార్థే!

*'నాశిష్యులను సమర్థులైన వ్యక్తుల సంరక్షణకు అప్పగించి*
*వేశాను. నేనింక తపస్సు చేసుకుంటాను. అనుభవం,*
*అధ్యయనంవల్ల తెలుసుకోలేని విషయం ధ్యానవైరాగ్యాలద్వారా*
*తెలుసుకోవడంలోవిజయం సాధించగలనేమో*
*దృష్టాంతపూర్వకంగా పరిశీలిస్తాను'*

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట. 23 )

అంటాడు రత్నాంబరుడు. అహంకార, వికారాలకు దూరంగా విషయ సముపార్జనే లక్ష్యంగా ప్రవర్తించిన రత్నాంబరుడు ఒకగొప్ప ఆదర్శగురువు.

నాస్తికత్వం సందేహానికి కారణం, సందేహం ప్రశ్నకు బీజం, ప్రశ్న విజ్ఞానానికి మూలం. సందేహాస్పదమైనవిషయాలను వ్యక్తి, లోకానుభవంద్వారా నివృత్తిచేసు

కుంటాడు. అదే విజ్ఞానసముపార్జన. సందేహంలేనిదే విజ్ఞానమేలేదు. కనుక రత్నాంబరుని లో నాస్తికత్వ లక్షణాలున్నాయి. ఇది .....

*' సంశయాత్మకుడైన గురువువద్ద విద్యాభ్యాసంచేసిన*
*శిష్యునిలోనూ సందేహాలుండడం సహజం '*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-* పుట. 25 )

అంటూ కుమారగిరి తనగురువును పరిహసించడానికి కారణమయ్యింది. కనుక అహంకారపూరితుడై కుమారగిరి కంటె నాస్తికత్వమైనా, విజ్ఞానసముపార్జనకుకృషి చేసిన రత్నాంబరుడే నిజమైన గురువు.

రత్నాంబరుడు మహాజ్ఞాని. ' లోకానుభవంకోసమే మిమ్మల్ని విశాలవిశ్వం లోకి పంపుతున్నాను, అనుభవంనేర్పిన పాఠాన్ని స్వీకరించండి, కాని పొరపాటున అను భవంలో లీనమై కొట్టుకుపోయారో కష్టాలు కోరితెచ్చుకుంటారు.... ఏమాత్రం ఏమరిపాటు వహించినా ప్రవాహపు సుడిగుండంలో కొట్టుకుపోతారని' అతడు తన శిష్యులను ముందే హెచ్చరించాడు. విశాలదేవునికిగల ఇంద్రియనిగ్రహం, సహనం శ్వేతాంకునికి లేనందువల్ల, అతడు నిజంగానే ఆ సుడిగుండంలో పడ్డాడు. బీజగుప్తుడు వివాహంచేసుకోవలసిన యశో ధరను అతడుకూడా ప్రేమించి, బీజగుప్తుని ఉదారగుణంవల్ల, త్యాగం వల్ల ఆమెను వివాహంచేసుకున్నాడు. బీజగుప్తునిలో ఆ గుణం లేకపోతే శ్వేతాంకుడు కష్టాలపాలయ్యేవాడు. గురువు రత్నాంబరుని మాట నిజమయ్యేది. భవిష్యత్తును ముందే ఊహించగలిగిన జ్ఞానాన్ని మించిన లోకానుభవం ఏముంది? అందుకే రత్నాంబరుడు గొప్ప గురువు,

సంవత్సరం గడిచింది. రత్నాంబరుడు, శ్వేతాంక విశాలదేవులను అడిగిన ప్రశ్న - ' కుమారగిరి బీజగుప్తులలో ఎవరుపాపి? ' వారి సమాధానాలు కూడా అతడు ఊహించినట్టే వచ్చాయి. బీజగుప్తుడు దేవుడు, కుమారగిరే పాపి అంటాడు శ్వేతాంకుడు. కుమారగిరి అజేయుడు, యోగి, బీజ గుప్తుడు విషయలాలసుడు, పాపి అంటాడు విశాల దేవుడు.

*'ప్రపంచంలో పాపం అని యేమీ వుండదు. ఇది కేవలం*
*మానవుని దృక్పథంలో విషమత్వానికి మారు పేరు....*
*మానవుడేంచేసినా తన స్వభావానికి అనుగుణంగా*
*వున్నదానినే చేస్తాడు. ఈ స్వభావం అనేది ప్రకృతి*
*సహజగుణం. మానవునికి తనమీద తనకెట్టి అధికారమూలేదు.*
*పరిస్థితులకు బానిస అతడు కర్త కాడు కేవలం సాధకుడు మాత్రమే!*
*కనుక పాపపుణ్య విచక్షణగూర్చి వ్యర్థ ప్రసంగాలెందుకు?'*
*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 260 ).*

అంటాడు రత్నాంబరుడు.

అతడన్నది యదార్థం. బీజగుప్తుడు, కుమారగిరి, చిత్రలేఖ వీరందరూ తమస్వభావానికి అనుగుణంగానే ప్రవర్తించారు. బీజగుప్తుడు తనప్రమేయం లేకుండానే చిత్ర లేఖకు దూరమయ్యాడు. యశోధరకు దగ్గరయ్యాడు. తన ప్రమేయం లేకుండానే కుమార గిరిని ఇష్టపడి వెళ్ళిన చిత్రలేఖ అతడిని ద్వేషించింది. శ్వేతాంకుడు అనుభవాలలో కొట్టుకు పోయి యశోధరను పెళ్ళి చేసుకున్నాడు.వీరందరికి తమపై తమకెట్టి అధికారమూ లేనట్లే, పరిస్థితులకు బానిసలై ప్రవర్తించారు. మానవుడు సుఖాభిలాషి. కొందరు ధనసంపాదనలో, కొందరు మదిర రసాస్వాదనలో, మరికొందరు వ్యభిచారంలో, ఇంకొందరు త్యాగంలో ఆ సుఖాన్ని అనుభవిస్తారు కనుక తనకు దు:ఖాన్నికలిగించే పని ఏదీ మనిషి కోరి చెయ్యడు. అదే మానవ ప్రవృత్తి, మానవస్వభావంలోని విషమత్వం.

అందుకే అంతిమంగా రత్నాంబరుడన్నాడు.

***' అందుకే పాపానికి ఒకేఒక్క నిర్వచనం చెప్పడం సాధ్యంకాదు,***
***మనం పుణ్యంచెయ్యడంలేదు, పాపం చెయ్యడంలేదు,***
***ఏది చెయ్యాలో అదే చేస్తున్నాము.'***

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు*** -పుట. 261 )

ఇంతకీ ఇది తన స్వీయదృక్పథమని, ఎవరంగీకరించినా, అంగీకరించక పోయినా తనకు నిమిత్తంలేదని తెలిపాడు రత్నాంబరుడు. వాని అంతిమతీర్పుకూడా మానవ స్వభావ వైవిధ్యానికి అనుగుణంగానే వుండడం గమనించదగినది. ఈ నవలలో రత్నాంబరుడు ఒక ఆదర్శప్రాయమైన గొప్ప గురువు.

,,,,,,,,,,,

## శ్వేతాంకుడు :

ఇతడు క్షత్రియుడు. జాతి తత్వానికి తగినట్లు రజోగుణ ప్రధానుడు. దానికి తగినట్లు ఉత్సాహవంతుడు. విశాలదేవుని వలె సాత్వికుడు కాడు. నిజానికి ‘ పాపం అంటే ఏమిటి గురుదేవా ?’ అన్న ప్రశ్న శ్వేతాంకునిదే! గురువు రత్నాంబరుడు ‘కోరికల సుడి గుండంలో పడి కొట్టుకుపోకండి.’అనేమాట ఇతడినుద్దేశించే అన్నట్టుగా ఇతడు సకలకోరికల పుట్ట. బీజగుప్తునికి శిష్యునిగా ప్రవేశించిన ఇతనికీ, వానిఇంట వానితో సమానంగా సకల రాజమర్యాదలూ జరిగాయి. రాజభోగాలతోబాటు నగరంలోని ప్రముఖ వ్యక్తులతో, ఉన్నతోద్యోగులతోపరిచయం కలిగిన ఇతనికి తన గురు ఆశ్రమం అనే అంధకారం నుండి, తేజోమయప్రపంచంలోకి అదుగుపెట్టినట్టుగా వుంది. అట్టిస్థితిలో బీజగుప్తుడు ఇంటలేని సమయంలో వచ్చిన చిత్రలేఖ వానిని ‘ నీ యజమాని ఎక్కడ?’ అనిప్రశ్నించడంతో తన అల్పత్వం తెలిసివచ్చింది. ముందు సంపద తనదేనన్న అహంకారం, ఆ భ్రమదూరమై వాస్తవం గ్రహించి అవమానం. శ్వేతాంకుడు సుఖ దు:ఖాలను సమంగా స్వీకరించగలిగే స్థితప్రజ్ఞుడు కాడు. సుఖాలపట్ల అధిక వ్యామోహం కలవాడు.

అతడివి తన అర్హ తను,స్థాయిని, స్థితిని మించిన ఊహలు, అలవికాని ఆలోచనలు, కోరికలు. వాటిని సాకారం చేసుకోవడంకోసం వ్యర్థ ప్రయత్నం, చివరకు అవమానాలు, అపనిందలు. వయసులో తనకంటె పెద్దదైన చిత్రలేఖ హావభావాలకు, ప్రవర్తనకు మైమరచి ఆమెతనను ప్రేమిస్తోందేమోనన్నభావం, అపోహ. తనపొరపాటుకు, అపార్థానికి ఫలితం ఆమెనుండి తిరస్కారం, బీజగుప్తునికి క్షమార్పణ. శ్వేతాంకుడు అతి సాధారణ మానవుడు. సమాజంలోని వ్యక్తులను, వారి మనస్తత్వాలను, వారి ప్రవర్తననూ, నిశితంగా పరిశీలించే లక్షణం అతడికిలేదు. ప్రతి విషయంపైన అధిక సమరోత్సాహం, ఆలోచనారాహిత్యం, అనాలోచిత నిర్ణయాలు, తద్వారా భంగపాటు. చిత్రలేఖ, కుమారగిరిని తనవాదనతో ఓడించడం అతడికి సంతోషం. దాని తదనంతర పరిణామాలు ఎలాంటివో బీజగుప్తుడు చెపితేకాని అతడికి తెలియలేదు. ఈ పరిణామాలను విశాలదేవుడు ముందే గ్రహించాడు. చిత్రలేఖ తాను కుమారగిరిని ప్రేమిస్తున్నానన్న విషయం బీజగుప్తునికి చెప్పవద్దని శ్వేతాంకుని ప్రమాణం చెయ్యమంది. అతడు ‘ నువ్వే నా అదృష్టదేవతవు ’ అంటూ గురుద్రోహం చెయ్యడానిని కూడా సిద్ధపడ్డాడు.ఆమెకోసం తన యజమానినే వంచించి అబద్దం చెప్పడానికికూడా వెనుకాడలేదు. అతడు చేసిన ప్రతీపని, ప్రతీమాట బీజగుప్తునికి వ్యతిరేకమై వానినిబాధ పెట్టినవే! కాని చివరకు బీజగుప్తుని వల్లే అతడి జీవితం గొప్ప మలుపుతో ఉచ్ఛస్థితి నందుకుంది.

శ్వేతాంకుడు బీజగుప్తునివల్ల ఇన్ని రాజమర్యాదలు పొందుతున్నా, తాను వాని సహచరుణ్ణి, అనుచరుణ్ణి అని చెపుతాడు తప్ప, యశోధర ఎదుట అతడిని తన యజమానిగా అంగీరించనంతటి కృతఘ్నుడు. కాని మృత్యుంజయుడు శ్వేతాంకుని వాని సేవకుడని సంబోధించినపుడు అతడు తన సహపాఠి అని, సేవకుడు కాదని బీజగుప్తుడే చెప్పాడు. ఆమెముందు తన అల్పత్వం బయటపడుతుందేమోనన్న భయం. తాను ఆమె తండ్రి స్నేహితుడు విశ్వపతి కొడుకునని తెలిసి యశోధరతో తన వివాహంజరుగుతుందేమో నన్న ఆశ. అతడు యశోధరను తొలిచూపులోనే ప్రేమించాడు, కాని యశోధరను బీజగుప్తుని వ్యక్తిత్వం ఆకర్షించింది.

*'యశోధరను బీజగుప్తుడాకర్షించినంతగా,*
*తను ఆకర్షించలేకపోతున్నానని అతడి భావం'*
(*చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు -* పుట. 149 )

అందువల్ల శ్వేతాంకుడు ఆమెకోసం అతడిని తనకు అడ్డంకి గానే భావించి, ఒకవిధమైన అసూయతో, అతడిపై వ్యతిరేకత పెంచుకున్నాడు.

*'... ఒక నర్తకి ప్రేమ పిచ్చిలోపడి, మతిపోగొట్టుకోవడం,*
*ఆర్య బీజగుప్తులకుగాని, యింకే పురుషునికిగాని*
*యెంతవరకు భావ్యమో నేను చెప్పలేను. మరోవిషయం*
*దు:ఖంలో పడినంతమాత్రాన ఇంతగా క్రుంగిపోవడం,*
*మానవుని హృదయదౌర్బల్యాన్ని సూచించడం.'*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు -* పుట. 164 )

ఈ మాటలలో శ్వేతాంకుని విశ్వాసఘాతుకత్వం, బీజగుప్తునిమీద చులకనభావం స ్పష్టమౌతాయి. అదే పరిస్థితిలో తనుంటే! చివరకు జరిగింది అదే! యశోధర ప్రేమపిచ్చిలో పడి, మతి పోగొట్టుకుని, ఆమెను పొందడంకోసం,విలపిస్తూ, అతడి పాదాలమీదే పడ్డాడు.

చిత్రలేఖ వియోగంతో బీజగుప్తుడు కాశీకి పోవాలని నిశ్చయించుకున్నాడు. అతడు వెడితే అతడితోబాటు తనూ వెళ్ళాలి. అది శ్వేతాంకుడికి ఇష్టంలేదు.యశోధరను విడి చిపోవలసివస్తుందేమోనని! ఈవిషయం యశోధరకుచెప్పి ఆమెనుకూడా బయలుదేరదీశాడు. ఆమె వెంటనే అంగీకరించింది. వారురావడం బీజగుప్తునికి ఇష్టంలేదు. కాని చిత్రలేఖ వియోగంతో బీజనుప్తుడు, బీజగుప్తునికోసం యశోధర, ఆమెకోసం శ్వేతాంకుడు. యశోధరపై వ్యామోహంతో యుక్తాయుక్తవివేకజ్ఞానంకోల్పోయిన శ్వేతాంకుడు ఆమెముందు బీజగుప్తుని గూర్చి చులకనగా మాట్లాడి తాను చులకనయ్యాడు.

*'మనిషి ఇతరులను బాగుచేసేముందు తనలోని*
*తప్పులను తెలుసుకొని, సరిదిద్దుకోవాలి. ..*

*పైవాళ్ళలో తప్పులు వెదకడం చాలా సులభం,*
*ఎవరి తప్పులు వారికి ఒప్పులు గానే కనిపిస్తాయి.*
*ఇదిలోక సహజం. తనదోషాన్ని తెలుసుకుని దిద్దుకోవడానికి*
*ప్రయత్నించినవాడే గొప్పవాడు'*
**( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు - పుట. 165 )**

యశోధర అనిన ఆ మాటలు తప్పును సరిదిద్దుకుంటున్న బీజగుప్తునకి, ఇతరులను తప్పుబడుతున్న శ్వేతాంకునికి కూడా వర్తిస్తాయి.

ఏదోఒకవిధంగా చిత్రలేఖ ప్రసక్తి తెచ్చి, బీజగుప్తుని మనసునుంచి యశోధర అలోచనలను దూరంచెయ్యాలనే శ్వేతాంకుని ప్రయత్నం. కాని అతడికి అది సాధ్యపడ లేదు. చివరకు బీజగుప్తుడు యశోధరను వివాహంచేనుకోవడానికి నిశ్చయించుకున్నాడని తెలిసి,ఆమెపై తనకుగలప్రేమను అతడిముందు ప్రకటించి, అతడిని ప్రాధేయపడ్డాడు. బీజగుప్తుని గొప్ప ఉదారస్వభావంతో అతడి సామంతరాజపదవిని, ఐశ్వర్యాన్ని పొందడం తోబాటు యశోధరనుకూడా వివాహమాడాడు. బీజగుప్తునికి చిత్రలేఖపైగల నిష్కళంకమైన ప్రేమ శ్వేతాంకునికి ఈ ఐశ్వర్యాన్ని ప్రసాదించింది. బీజగుప్తుని ద్వేషించి అతడివల్లే అదృష్టవంతుడయ్యాడు శ్వేతాంకుడు.

...........

## యశోధర :

యశోధర పాటలీపుత్ర సామంతరాజు మృత్యుంజయుని కుమార్తె. ఆమె ఎంతసౌందర్యవతి అంటే తనేఅందకత్తెననుకునే చిత్రలేఖ మొదటిసారి ఆమెనుచూడగానే ఆమె అహంకారం పోయేటంత. అపారధనవతి, అపురూపసౌందర్యవతి, ముఖం ముగ్ధమనోహరత్వంతోకూడిన అమాయకత్వం కలిగిన ఆమెను బీజగుప్తుని వ్యక్తిత్వం ఆకర్షించింది. పాపం అంటేఏమిటో తెలుసుకోవాలని శ్వేతాంకుడు అతనివద్దకు రావడం ఆమెకు ఆశ్చర్యం. అతడి సమక్షం పాపాలకు నిలయమా అని నిరుత్సాహం. విచారం. మృత్యుంజయుడు, చిత్రలేఖ, కుమారగిరి, వీరందరూ బీజగుప్తునితో ఆమెను వివాహం చేసుకొమ్మన్నవారే! కాని అవిషయంలో ఆమె అభిప్రాయం తెలుసుకుందామనుకున్నవారులేరు. కాని ఆమె వ్యక్తిత్వం కూడా బీజగుప్తుని ఎంతగానో ఆకర్షించింది. అతడి మాటలలోచెప్పాలంటే,

*'యశోధర ఎంత సుందరమైనది, మధురమైనది,*
*అయినా ఎంత నిర్జీవంగావుంది, ఆమె సన్నిధిలోవున్న*
*మనిషి ఆమెఅందంలోవున్న పవిత్రతను దర్శిస్తాడు.*
*దానిని అనుభవించి తనే పవిత్రుడైనట్లు భావిస్తాడు.'*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 151 )

అతడి దృష్టిలో యశోధర అగాధ గంభీర స్వభావంలో ఏదో మూగజీవన రహస్యం ఇమిడవుంది. ఆమె వ్యక్తిత్వంలో ఏదో ప్రత్యేకమైన, అతడు అలవాటుపడలేని వాతావరణంవుంది. ఆమెహృదయం అమాయకమైనది, నిష్కపటమైనది, నిశ్చలమైనది, స్పష్టమైనది.కనుక అతడామెను ఆరాధించగలడు, కాని అభిలషించలేడు. అతడి దృష్టిలో ఆమె ఒక దేవతావిగ్రహంలాంటిది. హృదయంమందిరంలో ప్రతిష్ఠించి పూజించదగినది. యశోధర కళ్ళు శాంతిసుధలను వర్షిస్తాయి. కాని అతడుకోరుకుంటున్నది ఇదికాదు. కనుకనే అతడామెను కోరలేకపోయాడు. కాని ఆమె అతడిని కోరుకున్నది.

ఆమె బీజగుప్తునిపై చూపుతున్న శ్రద్ధ శ్వేతాంకునిపై చూపలేకపోయింది. బీజగుప్తునికి చిత్రలేఖపైగల గాఢమైన ప్రేమ ఒక్కటే, కారణంగా ఆమెను శ్వేతాంకుని వైపు ఆకర్షించేలా చేసింది తప్ప అతడి మాటతీరు, స్వభావం ఆమెకు నచ్చినవికాదు. కేవలం తనపై ఇష్టంతో అతడలా ప్రవర్తిస్తున్నాడని తెలుసు, కనుకనే వానిని మందలించింది.

*'ప్రతీవ్యక్తిలోనూ ఏవో కొన్ని లోపాలూ, బలహీనతలు*
*వుంటాయి. ఏ మానవుడు పరిపూర్ణుడు కాడు.*
*ఏవో మానవ సహజమైన లోపాలున్నంతమాత్రాన*
*ఒక వ్యక్తిని ఆక్షేపించి శత్రువుగా పరిగణించడం భావ్యంకాదు.*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం* - *శ్రీ లంక నారాయణరావు* - పుట. 164 )

ఆమె ఈ మాటలు బీజగుప్తుడు, చిత్రలేఖలపై ఆమెకు గల సదభిప్రాయం, శ్వేతాంకునిపై మందలింపు స్పష్టమౌతున్నాయి. లోకంలోని ప్రతీవ్యక్తిని చెడ్డవానిగా పరిగణిస్తుపోతే, చివరకు అతడే లోకానికి చెడ్డవాడౌతాడన్న ఆమె మాటలు ఆమె పరిణిత హృదయాన్ని తెలుపుతున్నాయి. ఇతరుల బలహీనతలపై సానుభూతి చూపాలేకాని ద్వేషించకూడదు , అనిన ఆమె తన భావానికి తగినట్టు బీజగుప్తునిమీదనేకాదు, శ్వేతాంకునిమీదకుడా సానుభూతిచూపింది. అంతటి ఉన్నత సౌశీల్యమూర్తి యశోధర. ఆమెకు బీజగుప్తునిపై ప్రత్యేకమైన అభిమానంవున్నా, నిజమైన ప్రేమికులుగా చిత్రలేఖ, బీజగుప్తులపైగల గొప్పదైన ఆదర్శభావంతోనే శ్వేతాంకుని భర్తగా అంగీకరించింది.

...................

బీజగుప్తుడు :

నిజమైన తాత్విక లక్షణాలు ఆస్తికునిలోకంటె, నాస్తికునిలోనే వుంటాయి. మహాగురువు రత్నాంబరునివలె ఈ నవలలో బీజగుప్తుడు నాస్తికుడు, గొప్ప తాత్వికుడు. నిరంతర నృత్య, గాన లోలుడు, భోగి, శృంగారపురుషుడు, అయినా ఇతడికి భోగలాలసతే తప్ప స్వర్గనరకాల చింతలేదు.చిత్రలేఖవలె నిన్నస్మృతి, రేపటిచింతలేని వర్తమానజీవి. దానికితగిన ఆత్మాభిమానంకలవాడు. తొలిపరిచయంలోనే చిత్రలేఖను ప్రేమించి, తన కోసం నాట్యంచెయ్యమంటే ఆమె తిరస్కరించినందుకు తిరిగి ఆమే కబురుపంపేవరకు ఆమె ముఖం కూడాచూడలేదు.

*'దీర్ఘంగా ఆలోచించినపిమ్మట నా జీవితంలో ఒకేఒక వ్యక్తికి*
*స్థానంవుందని నిర్ణయించుకున్నాను, ఆవ్యక్తి బీజగుప్తుడు '*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 13)

అన్న చిత్రలేఖ, లేఖలోని వాక్యాలు యదార్థం. అతడికి చిత్రలేఖ ప్రేమపై అచంచలమైప విశ్వాసం. నిజమైనప్రేమ, అచంచలం, ఎంతకాలమైనా చెక్కుచెదరనిది, ఎలాంటి అవాంత రాలెదురైనా, తాత్కాలికబలహీనతలనుసైతం అధిగమిస్తుందని, అంతిమవిజయం ప్రేమ దేనని, బీజగుప్తుని నమ్మకం. అందుకే చిత్రలేఖ తనను ప్రేమించిందని శ్వేతాంకుడు అతడి తో చెప్పడం అతడికి పరిహాసమే! సుఖదు:ఖాలున్నచోట పాపాలకు అవకాశముంటుంది పలికి గురువు రత్నాంబరుడు శ్వేతాంకుని తనవద్ద ప్రవేశపెట్టినా,

*'జయాపజయాలు నిర్ణయింపబడేది ఆ ప్రపంచ*
*రంగస్థలంమీదనేకాని, నిర్జనమైన ఆశ్రమవాటికల్లోకాదు'*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 37 )

అనిన బీజగుప్తుడు ఆరంగస్థలంమీదనే అనుభవాల ఆటుపోట్లనెదుర్కొని విజయం సాధించిన ధీరుడు.

జీవితంలో తానెదుర్కోబోయే భయంకర పరిణామాలను, కల్లోలాలను తన అంతరాత్మ ప్రబోధంతో ముందే ఊహించగల అతీంద్రియ శక్తి బీజగుప్తుని సొంతం. దానికి తగినట్లు కుమారగిరి, చిత్రలేఖలపరిచయం అతడిని వ్యాకులపరిచింది. ఆమె అతడి పట్ల ఆకర్షితమయ్యిందని గ్రహించాడు.పరిస్థితుల ప్రభావమే మానవులచేత తప్పులు చేయిస్తుం దని అతడి నమ్మకం. అసామాన్య ప్రజ్ఞ కలిగిన చిత్రలేఖ, యోగి, విద్వాంసుడు అయిన కుమారగిరి అహంకారపూరితులని, వారిద్దరి కలయిక అసహజం, అసంబద్ధమని, పరస్పర

విరుద్ధ ధర్మాలనాశ్రయించి, గతులు తప్పుతున్నారని, అది వారి పతనానికి కారణమౌతుందని అతడుముందే ఊహించాడు. కానీ వారినతడు ఆపలేడు. కనుకనే ధైర్యంగా పరిస్థితులనెదుర్కోవడానికి సిద్ధనడ్డాడు. అతడు ఊహించినది యదార్థం.

*'సత్యంలో నగం సత్యం, పూర్తి సత్యం అనేవి వుండవు.*
*అయితే పూర్తి సత్యం, కాకపోతే అసత్యం. అయివుండాలి.*
*ప్రజల దృష్టిలో నేను అవివాహితుణ్ణి. కాని వాస్తవానికి వివాహితుడినే!*
*చిత్రలేఖయే నా భార్య. పురోహితుల మంత్రాలతోవచ్చే*
*వైవాహిక కర్మకాండతో చిత్రలేఖను నేను పాణిగ్రహణం చేసుకోలేదు.*
*పోనీ ఇప్పుడు చేసుకుందామన్నా ప్రస్తుతం అమలులోవున్న*
*సంఘధర్మం అందుకు సమ్మతించదు. అయినా మా సంబంధం*
*వివాహితులైన భార్యాభర్తల సంబంధం లాంటిదే! వైవాహిక*
*బంధంకంటె ప్రేమబంధంలోనే నమ్మకం ఎక్కువనాకు.'*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 116 )

వివాహంతో నిమిత్తంలేని అచంచలమైన ప్రేమబంధం ఎంతగొప్పదో అతడి మాటలే చెబుతున్నాయి. ఇందులో అతడి నాస్తిక తత్వం ఇమిడివుంది. అతడు తనమాటలకు కట్టుబడి వున్నాడు. కనుకనే తనకూ, చిత్రలేఖకు వున్నప్రేమబంధం అమరమైనదని, అదే తన తుది నిర్ణయమని ప్రకటించాడు. ఇన్నిచెప్పినా తానుదానిని కఠినంగా చెప్పానేమోనని వాని అనుమానం.

*'నిజంచెప్పడంలో తప్పులేదు, కాని ఆ నిజం*
*ఎదుటివ్యక్తికి అప్రియం కలిగించకూడదు.'*

(*చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 133 )

అంటాడు. అంతటి సాధుస్వభావి, సున్నిత మనస్కుడు బీజగుప్తుడు.

కుమారగిరి పట్ల ఆకర్షితురాలై చిత్రలేఖ తనను విడిచిపోయింది. తమ ఇరువురిప్రేమ ఆత్మసంబంధమన్న చిత్రలేఖ ఎందుకు తనను విడిచిపోయింది, ఆత్మసంబంంధాలింత తాత్కాలికమా ? ఇదీ బీజగుప్తుని ప్రశ్న. చిత్రలేఖకు తనపై పూర్తిగా ప్రేమ నశించలేదని అతడి నమ్మకం.ఆమె తన సుఖంకోసం, త్యాగానికి ఆత్మబలిదానానికి సిద్ధపడి తనను విడిచి వెళ్ళిపోయిందని భావించాడు.కాని అది తనకు సుఖంకాదు, భగ్నహృదయం. అతడి కుమారగిరి ఆశ్రమానికివెళ్ళి ఆమెను కలుసుకుని అదేమాట ఆమెతో చెప్పాడు. అతడి జీవితంనుండి తను తప్పుకుంటే అతడు పెళ్ళిచేసుకుంటాడని, అందుకే ఆమె వెళ్ళిపోయిందని, అతడు అపోహ పడ్డాడు. కాని ఆమె అతడిని విడిచిపెట్టింది, కుమారగిరిపై వ్యామోహంతో! బీజగుప్తుని ప్రేమ స్వచ్ఛమైనది, పవిత్రమైనది, చిత్రలేఖవలె కలుషితమైనదికాదు.

*'మనం కొన్నాళ్ళు విడివిడిగా జీవించిచూద్దాం. కొంతకాలం*
*పోయాక బహుశా నువ్వు పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడొచ్చు.'*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట.157 )

అంది చిత్రలేఖ. ఆ వియోగాన్ని చాలాకాలం అనుభవించాడు బీజగుప్తుడు. దానిని భరించలేక దేశయాత్ర నెపంతో కాశీకికూడా వెళ్ళాడు. మనశ్శాంతి కోసం చిత్రలేఖకు, యశోధరకూ కూడా దూరంగా వుండాలని అతడి ఆలోచన. తనప్రమేయం లేకుండానే చిత్రలేఖ దూరమయ్యింది కాని, యశోధర దగ్గరగా వచ్చింది,అతడితో కాశీకి ప్రయాణ మయ్యింది. దానితో అతడి పరిస్థితి మరింత సంక్లిష్టమయ్యింది.

*' మానవుడు తనకువున్న దానితో ఎన్నడూ తృప్తిపడటంలేదు.*
*నువ్వు రాజప్రాసాదాలలో పుట్టి పెరిగినందువల్ల,ఆ భోగ జీవితం*
*ఒక్కొక్కప్పుడు నీకు రుచించకపోవచ్చు. ...*
*రాణీవాసజీవితంమ్మీదే విరక్తి కలిగి ఆ వాతావరణాన్ని*
*విడిచి వెళ్ళిపోవాలనికోరిక కలగవచ్చు. '*
( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 178 )

బీజగుప్తుడు ఈ మాటలు యశోధర నుద్దేశించిఅన్నా, అవి చిత్రలేఖకూ వర్తిస్తాయి. చిత్ర లేఖకు తనకున్నదానితోతృప్తిలేదు, అతడితో భోగలాలసత ఆమెకు రుచించలేదు, ఆ జీవితం మ్మీద విరక్తికలిగి, పరపురుషుడి వ్యామోహంలోపడి, క్రొత్తదనంకోసం, తననువిడిచి దూరంగా వెళ్ళిపోయింది. అయినా తాను ఆమెను విడిచి వుండడం అసంభవం, తనుఆమెను తిరిగి కలుసుకోగలనన్న ఆత్మవిశ్వాసం అతడికి సడలిపోలేదు.

అనుకోకుండా తనతో వచ్చిన యశోధర సాన్నిహిత్యంలో అతడి మనసు కొంత మారింది. చిత్రలేఖ తనను విడిచి తనసుఖం తాను చూసుకున్నప్పుడు తనుమాత్రం తనసుఖం ఎందుకు చూసుకోకూడదు? కర్మాచరణకు సిద్ధపడి ఎందుకు వివాహం చేసుకోకూడదు? దీనికితోడు ఒక సన్యాసి మాటలు అతడి ఆలోచనలకు మరింత దోహదం చేశాయి.ఈ ఆలోచనతోనే తనను ఇష్ట పడిన యశోధరను వివాహమాడడానికి సిద్ధపడ్డాడు.

*'చిత్రలేఖ సంతోషంగా క్షేమంగా వుంది.*
*శోక సంతప్తుడైన బీజగుప్తుడు దుర్భర నరకయాతనతో,*
*అభిశప్త జీవితం గడుపుతున్నాడు. ఎంత విరుద్ధవిషయం!*
*పరాజయమైనాసరే యశోధరను వివాహం చేసుకుని తీరాలి. '*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 239)

ఒకప్పుడు తనకుమార్తె యశోధరను వివాహం చేసుకొమ్మని మృత్యుంజయు డడిగితే తిరస్కరించినవాడు ఇప్పుడు తనంతనే తనకిచ్చి వివాహం చెయ్యమని ఎలా అడగ గలడు, అది అతడికి పరాజయమేకదా! . కాని యశోధరపై శ్వేతాంకుడి ప్రేమవిషయం తెలిసి అతడిలో అంతర్మథనం ప్రారంభమయ్యింది.

*'చిత్రలేఖమీద ప్రేమ నాలో పూర్తిగా నశించిందా!*
*ఎందువల్ల, ఒక స్త్రీని ప్రేమించాక, ఇప్పుడు మళ్ళీ*
*మరో యువతిని ప్రేమిస్తున్నానంటే, నాదెంత*
*దుర్బల హృదయం అనుకోవాలి?'*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 243 )

ప్రేమ ఇంతక్షణికమని, అశాశ్వతమని అతడు నమ్మదలచుకోలేదు. తాను యశోధరను వివాహం చేసుకోదలచుకున్నది, చిత్రలేఖపై పగ సాధించడానికి కాదు.అందుకే మృత్యుంజయుని ఒప్పించి, యశోధరతో శ్వేతాంకుని వివాహంకోసం తన ధనాన్ని,సామంత రాజ పదవిని,అతడికి త్యాగంచేశాడు. ఒకవిధంగా శ్వేతాంకుడే బీజగుప్తుని ప్రేమపవిత్రతను కాపాడేడు.

పాటలిపుత్రం విడిచిపోయేముందు ఒక్కసారైనా చిత్రలేఖను చూడా లనుకున్నాడు బీజగుప్తుడు. ఆమె యశోధర శ్వేతాంకుల వివాహానికి కూడా రాలేదు. తన సర్వస్వం త్యాగంచేసిన అతడు బికారిగా అర్ధరాత్రివేళ ఒంటరిగా నడచిపోతున్నప్పుడు అత డిని కలుసుకుంది చిత్రలేఖ. అతడి పాదాలపై పడింది, తనను క్షమించమని వేడుకుంది, కుమారగిరి కామానికి బలి అయ్యానంది, క్రోధావేశంలో తన శరీరాన్ని అతడికికి అర్పించా నంది, తాను అపవిత్రురాలినంది, ఒక్కసారి తన ఇంటికివచ్చి తనను పావనం చెయ్యమంది
.

*'త్యాగంతో కూడుకున్నదే ప్రేమ, నిస్వార్థమైనది,*
*భక్తితన్మయత్వంతో కూడుకున్నదీ ప్రేమ!*
*అనురాగ ప్రాంగణంలో అపరాధానికి తావులేదు '*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు* - పుట. 257 ) '

అంటూ ఆమెను స్వీకరించాడు బీజగుప్తుడు. ఆమె తనవద్దనున్న ధనంకూడా త్యాగంచేయగా అతడు ఆమెతోబాటు బికారిలా, భిక్షువులా ఇరువురు విశాలప్రపంచంలోకి, తమ నూతన ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఈ నవలలో బీజగుప్తునిది ఒక ఉదాత్తమ మైన, ఆదర్శప్రాయమైన పాత్ర.

..............

## కుమారగిరి :

కుమారగిరి అద్వితీయ తపస్సంపన్నుడు, విరాగి, జితేంద్రియుడు, శారీరక శక్తిని ఆత్మశక్తితో సమన్వయపరచిన గొప్పయోగి. ఒక స్త్రీ సాంగత్యంచేత తన తత్వానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎలా పతనమౌతాడో ఈ పాత్ర నిరూపిస్తుంది. అన్నివిధాల తాను అధికుడననే అహంకారం ఇతని పతనానికి తొలిమెట్టు. ప్రాపంచికసుఖాలను త్యజించినా ఆభిజాత్య అహాన్ని వదులుకోలేకపోయాడు. తానునమ్మిన సిద్ధాంతాలను ఆచరించి దానిని సమర్థించుకోవడానికి ఎన్నివాదాలనైనా సృష్టించగలవాడు.అవసరమైతే తనవాద నిరూపణకుకుయుక్తి, కుతంత్రాలతో ప్రజలనుసైతం మోసగించగలవాడు. కాని తనస్వీయమతానుసారం తపస్సాధనలో తృప్తిని, ఆనందాన్ని సాధించాడు. తృప్తి ఆనందానికిమూలమని అతని ఆంతర్యం.

'పాపం అంటే ఏమిటి?' అనే ప్రశ్నకు సమాధానాన్నితెలుసుకోవడం కోసం తన శిష్యుడు విశాలదేవుని మహాగురువు రత్నాంబరుడు కుమారగిరివద్ద శిష్యునిగా ప్రవేశపెట్టాడు. అది అనుభవపూర్వకంగామాత్రమే సాధ్యమౌతుందని, తనసాహచర్యంలో దానిని దర్శించలేవని, కనుక ముందు పుణ్యంగూర్చి పరిచయం చేస్తానని చెప్పాడు కుమారగిరి. ఒకప్పుడు అతడూ రత్నాంబరుని శిష్యుడే! తాను భగవద్విశ్వాసినని, గురువు రత్నాంబరునిలో నాస్తికలక్షణాలున్నాయని, సంశయాత్మకుడైన గురువువద్ద విద్యాభ్యాసం చేసిన శిష్యునిలో సందేహాలుండడం సహజమేనని, తన గురువునే పరిహసించడంలో వాని అహంకారం స్పష్టమౌతుంది.

కోరికలను ప్రేరేపించే అంశాలు తనచుట్టూవున్నా, వాటికి లోబడకుండా వుండగలగడం ఇంద్రియనిగ్రహం. కుమారగిరి కోరికలను జయించాడు, తద్వారా ఇంద్రియనిగ్రహాన్ని సాధించాడు. ఏవిధంగా? నిర్జన ఆశ్రమవాసంలో! స్త్రీ తమస్సు లాంటిదని, మాయామోహితమని, అతడి అభిప్రాయం. అందుకే అతడి ఆశ్రమం స్త్రీజన నిషిద్ధం. ఇదే ఇంద్రియనిగ్రహం, ఒక స్త్రీ సమక్షంలో కూడా అది అతడికి సాధ్యమైతే అతడు గొప్పవాడే! ఒకనాటి సాయంవేళ బీజగుపునితో వాని ఆశ్రమానికి వచ్చిన చిత్రలేఖ తన వాక్చాతుర్యంతో ఎదుర్కొంది.

*'మానవుడు జన్మించింది కర్మాచరణకు, జీవితంలోని*
*కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడానికేగాని,*
*పిరికిపందలా పలాయితుడు కావడానికి కాదు '*

*( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు- పుట. 42 )*

అంది చిత్రలేఖ. ఈ మాటలు కుమారగిరికి అక్షరాల వర్తిస్తాయి. ఈ మీమాంసలకు, చర్చలకు అంతెక్కడ, అనుభవంద్వారా సత్యాన్ని దర్శించగలం అంటూ అతడు ఆమె వాదన నుండి తప్పించుకోవడం విశేషం.

*'ప్రతివ్యక్తి కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించుకుని,*
*వాటిని విశ్వాసంతో అనుసరిస్తాడు. తానొక్కడే*
*సన్మార్గంలో నడుస్తున్నానని, దానికి భిన్నంగా*
*ప్రవర్తించేవాళ్ళంతా తప్పుదోవలో పడినట్లు విశ్వసిస్తాడు.'*
( **చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు**- పుట. 40 )

అని చిత్రలేఖ చెప్పినట్లు కుమారగిరి తనమార్గమే సరిఅయినదని నమ్ముతాడు. అంతేకాదు అతడు అవసరమైతే కుయుక్తితో దానిని సమర్ధించుకోవడానికి వెను కాడడు. చాణక్యుడు నాస్తికుడు. దైవాన్ని నమ్మడు. అతడి నాస్తికత్వం సరియయినది కాదని, రాజసభలో తనవాదాన్ని సమర్ధించుకోవడానికి కుతంత్రంతో, తన ఇంద్రజాలంతో జ్యోతి స్వ రూపాన్ని సృష్టించి, రాజును ప్రజలను నమ్మించగలిగాడు కాని, అంతకంటె మానసికబలం కల చాణక్యుని, చిత్రలేఖను నమ్మించలేక వారిచేత భంగపడ్డాడు, కుమరగిరి. ఎంతటి యోగి అయినా ప్రాపంచిక విషయాలను భరించగలిగే సహనం, జయాపజయాలను సమం గా స్వీకరించగలిగే తత్వం అతడిలో లేదు. అతనిని ఓడించింది ఒక స్త్రీ. అదీ శృంగారపరం గాకాదు, ఏరంగంలో తాను జ్ఞానినని చెప్పుకుంటున్నాడో, ఆ విజ్ఞానరంగంలో, తన వాదనతో తన వాక్చాతుర్యంతో!

ఇతరులకు నీతులు, చెప్పడం, తన వాదనను వినిపించడం, సమర్ధిం చుకోవడంవేరు, నిజజీవితంలో దానినిఎదుర్కోవడంవేరు. చిత్రలేఖ అతడిని ప్రేమిస్తున్నానని చెప్పి అతడి జీవితంలో ప్రవేశించడంతో అతడిజీవితంలో కల్లోలం ప్రారంభమయ్యింది. అతడి జీవితం పరీక్షకు సిద్ధమయ్యింది. జగన్మోహిని రూపిణి, శృంగారాధిదేవత అయిన చిత్ర లేఖముందు అతడి నైష్ఠికత, జితేంద్రియత్వం నిలబడలేకపోయాయి. తనకు ఇంతకు మునుపు అపరిచితమైన శృంగారమోహజగత్తు ఆమెది. కుమారగిరి ఈమెముందు నిజాన్ని, తన బలహీనతను అంగీకరించడం విశేషం.

*'సుందరీ! నిజంచెప్తున్నాను. నీకుదీక్ష యివ్వడానికి*
*ఎందుకు జంకుతున్నానంటే నీలో వక్రమైన ఆదర్శాలు*
*వేళ్ళునాటుకుని వున్నాయి, దీనికితోడు విపరీతమైన తార్కిక*
*జ్ఞానంతో సమన్వయింపబడి,ఆ వక్రాదర్శాలు నీలో ఎదుటి*
*వ్యక్తిని సముద్ధరించే మహత్తర వ్యక్తిత్వాన్ని ప్రసాదించడం*
*చాలా విచారకరవిషయం. ఆ వక్రాదర్శాల ప్రాబల్యంలోనుండి*
*నిన్ను విమోచనచెయ్యడానికి బదులు నేనే వాటి తీవ్రతకు*
*లొంగిపోతానేమోనని భయంవేస్తున్నది.'*

( **చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు**- పుట. 69 )

చివరకు అదేజరిగింది, అతడి భయం యద్ధామయ్యింది. స్త్రీకి విపరీతంగా భయపడే పురుషుడు దుర్బలుడు, పిరికివాడైవుంటాడు. అలా భయపడే పిరికివాళ్ళు పరిపూర్ణమానవులు కాలేరు అంటుంది చిత్రలేఖ. ఆమెకు అంతగాభయపడే కుమారగిరి పరిపూర్ణ మానవుడెలా అవుతాడు?

చిత్రలేఖ తన వాదాన్ని సమర్ధించుకోవడానికి ఇన్నిచెప్పినా అతడిలోని అంతర్మధనంలో విచక్షణాజ్ఞానం తొలగిపోలేదు.

*‘ అసంభవం నర్తకీ! నీకు దీక్ష యివ్వలేను...*
*నీకు దీక్ష యివ్వడం అంటే, బహుశా నేను చేజేతులా*
*పతనం తెచ్చుకోవడమే!... మన యిద్దరిసంగతి*
*నాకు బాగా తెలుసు. నిన్ను పైకి లేవనెత్తడం కష్టంగాని,*
*నేను పతనం చెందడం చాలా సులభం.’*

( *చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-* పుట. 127 )

అతడిలో చెలరేగే అంతరంగ సంక్షోభానికి ఇదే నిదర్శనం. అతడికి తాను తప్పుచేస్తున్నానని తెలుస్తూనేవుంది ఆమెను శిష్యురాలిగా అంగీకరిస్తే తనే ఆమెకు శిష్యుడినౌతానేమో నన్న తన బలహీనతనంగీకరించాడు. కాని అతడు మానవాతీతవ్యక్తియని, కామవిజయం సాధించినవాడని,ఆమెవాదనకు లొంగిపోయి మంచిచెడ్డల తారతమ్య విచక్షణ మరచి, విషమపరిస్థితులకు బానిసై, అనాలోచితంగా ఆమెకు దీక్షనిచ్చి తప్పుచేశాడు. తన పతనానికి తనే కారకుడయ్యాడు. ఆమె దీక్షవల్ల ఆమెను ఉద్ధరించడం కష్టంకాని, తాను పతనమవ్వడం సులభం. ఒకప్పుడు తనగురువైన రత్నాంబరునే పరిహసించిన అతడు, దీనివల్ల తనశిష్యుడు విశాలదేవునిచే పరిహసింపబడ్డాడు. ఆమెపై వ్యామోహంతో, ఆమె తనకుదగ్గర కావడంకోసం, బీజగుప్తునికి దూరంకావడంకోసం, అతడితో మృత్యుంజయునికుమార్తె యశోధర వివాహాన్ని సమర్ధించాడు.

వానిని ప్రేమించే, వాని వద్దకు వచ్చానని, చిత్రలేఖ కుమారగిరితో నిజమేచెప్పింది. కుమారగిరే, చిత్రలేఖను అర్ధంచేసుకోలేకపోయాడు.ఆమె అసాధరణ వ్యక్తిత్వం అతడికేమీ తీసిపోదు. తనవద్దనే వుంటున్నఆమెకు దూరంగా వుండాలని ప్రయత్నిస్తూనే తనకు తెలియకుండా ఆమెకు దగ్గరవుతున్నాడు, ఆమె అతడి కుటీరంలో సన్యాసినివలెకాక, గృహిణిలా ప్రవర్తిస్తోంది. అతనిలో సంచలనం ప్రారంభమయ్యింది. ఆమె సాన్నిహిత్యంలో ధర్మ, కర్మ మార్గాలు ఒకేసారి ఆచరించాలని సిద్ధపడి, ఆచరించలేక, కర్మమార్గాన్నే అనుసరించి, నిరాకారాన్ని ఉపాసించవలసిన అతడు సాకారోపాసన నెపంతో ఆమెకు దగ్గరై ‘ నర్తకీ! నిన్ను ప్రేమిస్తున్నాను ’ అనిచెప్పాడు. అప్పటికే తాను అక్కడికివచ్చి, తప్పుచేశానన్న భావంతో వున్న చిత్రలేఖ అతడికి దూరంగా వుండడంతో, అతడిలో ఆమె పొందుకోసం

పట్టుదల అధికమయ్యింది.తాను పతనంవైపు అడుగులు వేస్తున్నానని తెలిసి, తనను తాను నిగ్రహించుకోలేక, మితిమీరి ఆమెచే తిరస్కరింపబడి, నిందింపబడ్డాడు. చివరకు బీజగుప్తుడు యశోధరను వివాహమాడాడని అసత్యంచెప్పి,ఆమెను లొంగదీసుకుని, అనుభవించి, సంపూర్ణంగా పతనమయ్యాడు.

చంచలమైన మనసును నిగ్రహించుకో గలగడమే యోగసిద్ధి. కుమారగిరికి తాను చేస్తున్నది తప్పని తెలుసు. నిరంతరం ఆత్మవిమర్శచేసుకుంటున్నా, పరిస్థితులకు, స్త్రీ బలహీనతకు లొంగిపోయాడు. తనను ప్రేమించానని తన ఆశ్రమానికివచ్చిన చిత్రలేఖకు దూరంగావుండాలని ప్రయత్నించాడు. అతడి క్షేత్రం విజయానికి నిలయం, పరాజయం అన్న విషయం అతడికి అపరిచితం. నిజానికి తన కఠోర తపస్సాధనచే కలిగిన నిష్కాముకత్వం నిరూపించుకునే అవకాశం, చిత్రలేఖ అతడికి దగ్గరకావడంద్వారా కలిగించినా, అతడు దానిని సద్వినియోగం చేసుకోలేక పోయాడు.పరిస్థితులకు బానిసయ్యాడు. తన పరాజయాన్ని చేజేతులా కొనితెచ్చుకున్నాడు. అందునా ఒక సామాన్య నర్తకిచేత! చిత్రలేఖ వానిని పరాజితుణ్ణి చేసింది. ఒకసారికాదు, రెండుసార్లు. తనకంటె దుర్బలుడైన పురుషుణ్ణి ఏ స్త్రీ ప్రేవించదనిన ఆమె మాటలు యదార్థమయ్యాయి. అతడు చిత్రలేఖను తొలిసారి కలసినపుడు

*' నువ్వన్నది నిజం నర్తకీ! తపోవృత్తి ఆత్మను*
*చంపుతుంది. బ్రహ్మ మాయల సమన్వయమే ఆత్మ,.*
*ఆత్మ చచ్చిపోగానే మాయయొక్క పట్టు నడలిపోతుంది,*
*ఇక మిగిలేది ఆనందబ్రహ్మమే! '*

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట. 46 )

అనిన మాటలు తనే యదార్థం చేసుకున్నాడు. విషయాన్ని సిద్ధాంతీకరించడం కంటె, దానిని ఆచరణలో నిరుపించ గలిగినపుడే దానికి సార్థకత కలుగుతుందని కుమారగిరిపాత్ర నిరూపిస్తుంది. సిద్ధాంతీకరించడంలో అతడు గొప్పవాడే! కాని ఆచరణలో విఫలమై పతనమయ్యాడు.పరిస్థితులే మనిషిని పుణ్యం చేయిస్తాయి, అవే పాపంకూడా చేయిస్తాయన్న రత్నాంబరునిమాట యదార్థం. పరిస్థితుల ప్రభావానికిలోనైన కుమారగిరి పాపమే చేశాడు. వ్యక్తి ఎంత ఉన్నతుడైనా, పరిస్థితుల ప్రభావానికి లోనైతే, ఏవిధంగా పతనమౌతాడో కుమారగిరి పాత్ర నిరూపిస్తుంది.

.............

**చిత్రలేఖ :**

చిత్రలేఖ బ్రాహ్మణ వితంతువు. ఆమె జీవితంలోకి క్షత్రియునకు, శూద్రస్త్రీకి జన్మించిన కృష్ణాదిత్యుడు ప్రవేశించాడు. ఆమె గర్భవతి కావడంతో వారి రహస్య ప్రణయం లోకానికి వెల్లడయ్యింది. వారిరువురి తల్లిదండ్రులు తిరస్కరించడంతో వెలివేయబడి, అవ మానాలను ఎదుర్కొన్నారు. గౌరవహీనంగా బ్రతకడంకంటె మరణమేమేలని, కృష్ణాదిత్యుడు ప్రాణత్యాగం చేసుకున్నాడు. నిస్సహాయురాలైన చిత్రలేఖకు ఒక నర్తకి ఇంట ఆశ్రయం దొరి కింది. తనకు పుట్టినబిడ్డ, పురిటిలోనే మరణించడంతో ఆమెకాశ్రయమిచ్చిన స్త్రీ, ఆమె శరీర లావణ్యాన్ని చూచి, ఆమెకు నాట్యకళలో శిక్షణనిచ్చింది.

నిరంతర సాధన, కృషితో బాటు, అసమాన సౌందర్యం, నిరుపమాన నాట్యకళావైదుష్యంతో అనతికాలంలోనే చిత్రలేఖ పాటలీ పుత్రంలో ప్రఖ్యాత నర్తకిగా పేరు పొందింది. ఎందరో యువకులు, సామంతులు ఆమె ప్రేమకై పరితపించారు. ఒకనాటి నాట్యకళా ప్రదర్శనలో ఆమె సభలో బీజగుప్తుణ్ణి తొలిసారి చూసి, కృష్ణాదిత్యుడే దిగివచ్చాడ నుకుంది. ఇంతగా అతడామెను ఆకర్షించినా, అతడు తనకోసం నాట్యంచెయ్యమంటే బెట్టు చేసింది. పైకి డాంబికం, అతిశయం, లోలోపల అతడంటే యిష్టం. తననాట్యం ఏ ఒక్కరి కోసమోకాదని తిస్కరించింది. తరువాత అతడు తిరిగి కనబడకపోవడంతో అతడికోసంవెదకి, అతడు సామంతరాజు బీజగుప్తుడని తెలిసి,

***'నా జీవితంలో ఒకేఒక వ్యక్తికి స్థానంవున్నదని నిర్ణయించుకున్నాను. ఆ వ్యక్తి బీజగుప్తుడు.'***

అని లేఖ వ్రాసి పంపింది. వారిరువురి పరిచయం అలా మొదలయ్యింది. చిత్రలేఖ వేశ్యకాదు. నర్తకి, అంత అతిలోకసుందరి, నాట్యకత్తె, వ్యభిచారి కాకపోవడం విశేషం. కాని ఆమె బీజగుప్తునికి ప్రియురాలు, వారిది వివాహంకాని భార్యాభర్తాల సంబంధం.

యౌవ్వనానంతర జీవితం ఆమెకు బాధాకరం. కనుకనే దానిని మర చిపోవడానికి మధుపాత్ర నాశ్రయించింది.

' జీవితం ఆరని తృష్ణ, తీరని కోరిక, అది
చల్లారాలంటే జీవితాన్నే ఇంధనంగా వేయాలి.' ( పుట. 29 ),
' నిరంతర చలనంతో, తీరని తృష్ణతో సాగేదే జీవితం.
కదలికతో, సంక్షోభంతో కూడినదే జీవితం.
పరివర్తనతో, నూతనత్వంతో కూడుకున్నదే .జీవితం.
సంక్షోభ, పరివర్తనలలో, శాంతిసౌఖ్యాలకు స్థానంలేదు.
వుందనుకోవడం అవివేకం.'

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు***- పుట. 31 )

ఇదీ జీవితం గూర్చి చిత్రలేఖ అభిప్రాయం. ఆమె దాహం సామాన్య మైన నీటితో తీరేదికాదు.దానిని తీర్చడానికి ఆమెకు కావలసింది భయంకర అగ్నిజ్వాలలు సృష్టించే మధువు. ఆమె ఒక మధుపిపాసి. తన యవ్వన విలాసాదులను తనకంటె చిన్న వాడైన శ్వేతాంకునిపై ప్రదర్శించి, వానిని ప్రేరే పించి,బాధపెట్టి,తరువాత పశ్చాత్తాపపడింది. చిత్రలేఖ సామాన్యస్త్రీ కాదు, యౌవ్వన, సౌందర్యాలతోబాటు, శాస్త్రవిజ్ఞానం, మేధాశక్తి కలిగినది.

*'ప్రతివ్యక్తి కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించుకుని,*
*వాటిని విశ్వాసంతో అనుసరిస్తాడు. తానొక్కడే సన్మార్గంలో*
*నడుస్తున్నానని, దానికి భిన్నంగా ప్రవర్తించేవాళ్ళంతా*
*తప్పుదోవలో పడినట్లు విశ్వసిస్తాడు.'*

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు***- పుట. 40 )

ఈ మాటలు చిత్రలేఖ కుమారగిరి నుద్దేశించి అనినప్పటికి, ఇవి ఆమెకూ వర్తిస్తాయి. కుమారగిరి ముందు తన వాదనను సమర్ధించుకోవడానికే ప్రయత్నించింది. ఆమె దృష్టిలో తపోదీక్ష అనేది ఆత్మహింస. కాని తరువాత కుమారగిరి వ్యామోహంలోపడి, దానినే స్వీకరించడానికి సిద్ధపడింది. ఆమె బీజగుప్తుడంతటి నిర్మలమైనది కాదు. కుమారగిరి సౌందర్యానికి ఆకర్షింపబడి,బీజగుప్తుని వంచించి, వానిని విడిచి తపోదీక్ష నెపంతో కుమారగిరిని చేరింది.

చిత్రలేఖ గొప్ప నాట్యకత్తె. తన దృష్టి, మనసు, భావమూ చేసేకళమీదే లగ్నం చేయగల నర్తకి. తన కళకు గొప్పస్థానంయిచ్చి ఆరాధించే కళాకారిణి. తానుచేసే నాట్యాన్ని మధ్యలో ఆపివేయడం ఆమె అవమానంగా భావిస్తుంది. బీజగుప్తుడు మొదట ఈ నాట్యానికే ఆకర్షింపబడ్డాడు. కాని ఆమె నాట్యం మధ్యలోనే ఆపివేసిన రెండు సందర్భాల లోనూ కుమారగిరే కారకుడయ్యాడు. మొదటిసారి రాజసభలో ఆమె నాట్యంచేస్తున్నప్పుడు తాను ప్రజలకు భగవంతుని చూపుతానంటూ కుమారగిరి ప్రకటించడంవల్ల ఆమె నాట్యం ఆపివేయడంతో ఇది తనకు పరాభవంగా భావించిన ఆమె, ఆగ్రహానికి గురి అయ్యాడు. ఫలితంగా జయాభిలాషతో,ఆమె అతడిని ద్వేషించి,అతడు చేసిన ఇంద్రజాలాన్ని బయటపెట్టి. అతడిని పరాజితుణ్ణి చేసి వాని అవమానానికి కారణమై ప్రతీకారం తీర్చుకుంది. రెండవ సారి మృత్యుంజయుని ఇంట నాట్యంచేస్తూ వాని రాకవల్ల వానికి స్వాగతం చెప్పడంకోసం నాట్యం ఆపివేయవలపవచ్చింది. కాని ఈసారి అతడిని ప్రేమించి, తపోదీక్ష పేరుతో అతడి ఆశ్రమానికి వెళ్ళి, అతడి పతనానికి కారణమయ్యింది.

చిత్రలేఖ ప్రేమ జీవితం ఒడిదుడుకుల మయం. తొలి ప్రేమ దైవదత్తం. భర్తనే ప్రేమించి, వానికే తన జీవితం అంకితం చేసింది. అతడి మరణంతో తన పాతివ్రత్యం, త్యాగం అన్నీ వ్యర్ధమైపోయాయి. తరువాత కృష్ణాదిత్యునితో పరిచయమయ్యాక, తన ప్రేమ పవిత్రం, అమరం అనుకుంది. కాని వాని ఆత్మహత్యతో ఆ అభిప్రాయంకూడా వీగి

పోయింది. లోకంలో ఒంటరిగా మిగిలిన ఆమె తనజీవితాన్ని మార్చుకుని తన నాట్యకళా నైపుణ్యంతో గొప్ప నర్తకిగా పేరు పొందాక బీజగుప్తునితో పరిచయం కలిగింది. అతడివల్ల జీవిత మాధుర్యాన్ని చవిచూసి, భోగవిలాసాదులతో ఆనందపారవశ్యాన్ని పొంది, శాశ్వతా నందంకోసం పరితపించింది. ఇప్పుడు కుమారగిరివైపు మనసుమళ్ళింది. ఆమె విషయంలో మునుపు వ్యక్తులతో ప్రేమలోని మార్పు ఒకరి మరణానంతరం మరొకరితో జరిగింది. కాని కుమారగిరివైపు మనసుమళ్ళే నాటికి బీజగుప్తుడు జీవించేవున్నాడు. కనుక బీజగుప్తుని యశోధరను వివాహమాడడానికి ప్రేరేపించి, ***'బీజగుప్తుని సుఖపెట్టడడమే నా కర్తవ్యం'*** అని ఆత్మవంచన చేసుకుని, అతడికోసం, తను గొప్పత్యాగం చేస్తున్నట్లు తన్ను తాను నమ్మించుకుంది. వానిని వదలి, కుమారగిరి కుటీరాన్ని చేరి, అతడిని ప్రేమించడానికే వచ్చానని నిజమే చెప్పింది.

ఆమె వియోగం సహించలేక, బీజగుప్తుడే అక్కడికివచ్చి, తాను మరొ కరిని వివాహమాడడం అసంభవం అంటే, క్షణకాలం ఆమె మనసులో తిరిగి బీజగుప్తుని వద్దకు వెళ్ళిపోవాలనుకుని, నిగ్రహించుకుంది. పైగా కొంతకాలం విడిగా వుందామని, మనం ప్రేమలో వియోగాన్ని ఎలా సహించగలమో చూద్దామని చెప్పింది. ఇదంతా గమనిం చిన కుమారగిరి ***'నన్ను ప్రేమించడం, బీజగుప్తుని ప్రేమించడం, ఈ రెంటిలో ఏదినిజం?'*** అని ప్రశ్నిస్తే, ఒక పురుషుడు ఇద్దరుస్త్రీలను వివాహంచేసుకుని ప్రేమించగలగడం, సంభ వమైనపుడు, స్త్రీకూడా ఇరువురు పురుషులను ప్రేమించడం సంభవమేనని వాదించింది. తను చేసేది తప్పయినా, ఒప్పయినా, దానిని సమర్ధించుకోవడానికి కావలసినంత వాదనాశక్తి చిత్రలేఖ ప్రత్యేకలక్షణాలలో ఇకటి.

***'చిత్రలేఖా! నువ్వు వంచించాలని చూస్తున్నది***
***నన్నా!, బీజగుప్తుడినా? లేక నీ ఆత్మనా?'***

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట. 158)

ఇదీ కుమారగిరి ప్రశ్న. ప్రస్తుతం ఆమె కుమారగిరిని ప్రేమించి వచ్చా నంది కనుక ***'మిమల్ని వంచించడంలేదు, నమ్మండి గురుదేవ్, బహుశా నేను బీజగుప్తుడినో, లేక నా ఆత్మనో వంచంచుకుంటున్నానేమో!'*** ఇదీ ఆమె సమాధానం. ఆమె వానివద్దకు దీక్ష కోసం రాలేదని, కేవలం అతడిపై వ్యామోహంతోనే వచ్చినట్లు స్పష్టమౌతుంది.

***'కొందరు వ్యక్తుల్లో ఎదుటువారిని తమవైపు ఆకర్షించే***
***శక్తి వుంటుంది... చిత్రలేఖ వ్యక్తిత్వంకూడా అటువంటిదే!...***
***చిత్రలేఖ దానిని అనాలోచితంగానే ప్రయోగించింది.***
***కుమారగిరి ఆ ప్రభావానికి తలవంచక తప్పలేదు.'***

( ***చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-*** పుట.185 ).

నిజానికి ఆమెకు ఆశక్తి వుందని ఆమెకే తెలియదు. ఆ విషయం కూడా ఆమె ఆధిక్యాన్నే స్పష్టపరుస్తుంది. ఆమె అక్కడ దీక్షతీసుకున్న సన్యాసినిలా కాక, గృహిణిలా ప్రవర్తించింది. దీనివల్ల అతడి దృష్టి ధ్యానంమీదకాక, ఆమెమీద నిలిచింది. కాని ఆమె మొదట అతడిని ప్రేమించాలని అక్కడికి వచ్చినా, తరువాత, ఆమెభావాలు మారిపోయి, నిజంగానే తపోజీవనాన్ని అవలంబించాలనుకుంది. ఇప్పుడు తాను అతడిని ప్రేమించలేనని తెలుసుకుంది. తాను అనుభవించిన భోగలాలసజీవితం, అతిసుఖం,ఆమెకు రోత పుట్టించి, ప్రశాంతతకోసం ఆక్కడకి వచ్చింది. కాని ఆమె ఆశయం నెరవేరలేదు.సాకారోపాసన పేరుతో అతడి ప్రవర్తనకు ఆమె భయకంపితురాలయ్యింది. అతడిలో తాను రగిల్చిన కామాగ్ని జ్వాలలు, తనకే భయంకలిగించాయి. ఒకప్పటి అతడి ప్రశాంతసుందరరూపం ఇప్పుడామెకు వికృతంగా కనిపించింది.

*'నేను ఏ ఆశయంతో వచ్చానో అది నెరవేరలేదు.*
*ఇక్కడికి వచ్చాక ఆత్మవిమర్శ చేసుకుంటే, నేను*
*పొరబడ్డానన్న విషయం తేటతెల్లమయ్యింది.*
*ఇక్కడికి వచ్చిన తరువాత నాపతనం చేజేతులా నేనే*
*కొనితెచ్చుకుంటునట్లు గ్రహించాను. ఇంకా అగాధంలోకి*
*పతనంచెందడానికి తయారుగాలేను.నాతోబాటు*
*మరోవ్యక్తినికూడా ఈ నరకకూపంలోకి లాగుతున్నాను.'*

**(చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-** పుట.194 **)**

విశాలదేవునితో ఆమె పలికిన ఈమాటలు ఆమెలోని పరివర్తనను తెలియజేస్తున్నాయి. తాను చాలా అనుచితంగా, ఆనాలోచితంగా ప్రవర్తించి తాను పతనమై, కుమారగిరి పతనానికి కూడ కారణమయ్యానని గ్రహించింది. కనుక ఈ పరిస్థితి నుండి విముక్తికోసం అతడి సాయంకోరింది.

*'అంతా విధివిలాసం. ఇది నాపాపానికి ప్రాయశ్చిత్త్వమేమో!*
*నా ఆశ్రయాన్ని, ఆధారాన్ని, విడిచిపెట్టివచ్చాను.*
*బీజగుప్తుని వంచించి త్యజించి వచ్చాను....*
*నువ్వేంచేయలేవు, గురుదేవులు ఏంచేయలేరు,*
*నేనూ ఏమీచెయ్యాలేను, భగవంతుడూ ఏమీ చేయలేడేమో,*
*మనమంతా విధిచేతిలో కీలుబొమ్మలం.'*

*'నేను ముందుకు పురోగమించాలని వచ్చాను.*
*కాని తిరిగి వెళ్ళడానికి రాలేదు, వెనక్కి తిరిగి వెళ్ళడం*
*పిరికితనం, ప్రకృతినియమానికి వ్యతిరేకం '*

**( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-** పుట. 196 )

ఆమాటలన్నీ ఆమె అంతర్మథనాన్ని, స్త్రీజన సహజమైన బేలతనాన్ని, పశ్చాత్తాపాన్ని తెలియజేస్తున్నాయి. చివరకు కుమారగిరి ' అతిప్రవర్తన ' ఆమెలో ఒకవిధమైన యేవగింపుతోబాటు ఆమెలో తెగింపును కలిగించాయి. తానువానిని ప్రేమించలేదని, తానువానిపై ఆధిపత్యం నెరపడానికే అక్కడికి వచ్చానని, అందులో సఫలత పొందానని కాని దానివల్ల తనకు ప్రయోజనంలేదని ఆమె కుమారగిరితో చెప్పడంలో భంగపడిన తన అహాన్ని, సమర్థించుకోవాలనిచేసే ప్రయత్నం కనిపిస్తుంది.

*ప్రకృతి స్త్రీని సృష్టించింది శాసించడానికికాదు,*
*శాసింప బడడానికే! స్త్రీత్వంలో ఆత్మసమర్పణకేకాని,*
*అధికారానికి తావులేదు. స్త్రీ తనకంటె దుర్బలుడైన*
*పురుషుని ప్రేమించలేదు. స్త్రీ ఆధిపత్యానికి లొంగిన*
*పురుషుడు ఆమె ప్రేమను చూరగొనలేడు.*
*ఆత్మసమర్పణ అనేది స్త్రీలో అంతర్గతంగావున్న స్వభావం. ...*
*స్త్రీ తనకంటె బలమైన పురుషుణ్ణి, తన్నుజయించి*
*కైవసం చేసుకున్న పురుషుణ్ణి మాత్రమే ప్రేమించగలుగుతుంది...*
*ఇదొక విపరీత సత్యం. పురుషుడి ప్రేమ అధికారాన్ని,*
*ఆధిపత్యాన్ని తెలియజేస్తుంది. తన్ను పురుషునికి స్వాధీనం*
*చేసుకోవడమే స్త్రీప్రేమకు తార్కాణం'*

**( చిత్రలేఖ నవల తెలుగు అనువాదం - శ్రీ లంక నారాయణరావు-** పుట. 198 )

స్త్రీ యదార్థస్వరూపాన్ని, స్వభావాన్ని రచయిత చిత్రలేఖలో ఆవిష్కరించాడు. కుమారగిరిలో సౌందర్యానికి లోబడి అతడిప్రేమకోసం ఆమె వచ్చింది.కాని అతడి దుర్బలత్వాన్నిచూసి,ఏవగించుకుంది. కుమారగిరి తపస్సంపన్నుడే! కాని తన ఆధిక్యాన్ని ఆమెముందు నిలబెట్టుకునేస్థితి అతడికి లేదు. తన సౌందర్యంచేత, ఆకర్షణచేత, వాక్చాతుర్యంచేత,అన్నివిధాలా ఆమె అతడిపై ఆధిపత్యం వహించింది. ఆమె అతడికి ఆత్మసమర్పణ చేసుకోవడానికి బదులు ఆతడే ఆమెకు ఆత్మసమర్పణ చేసుకునిఆమెకు లొంగిపోయి పతనమయ్యాడు. అట్టివానిని ఆమె ఏవిధంగా ప్రేమించగలదు? కనుక స్త్రీముందు ఏపురుషుడైనా తనవ్యక్తిత్వాన్ని, ఆధిక్యాన్ని నిలబెట్టుకోవాలిగాని లొంగిపోవడం వాని పతనానికి కారణం. కుమారగిరికి అన్నివిధాల పరాజయం చిత్రలేఖ రూపంలో ప్రత్యక్షమయ్యింది.

ఇది కుమారగిరి అహాన్ని దెబ్బతీసింది. తన పతనానికి కారణమయినట్లే తన ఉన్నతికికూడా కారణమవ్వమన్నాడు. తనకు ఆమె చేసిన అవమానానికి ప్రతీకారంకోసం రగిలిపోయే అతడి తత్వం ఆమెకు బోధపడలేదు. ఆమెను ఎలాగయినా జయించాలన్న కుయుక్తితో అతడి చేసిన వంచనకు లొంగిపోయింది. బీజగుప్తుడు, యశోధరను

వివాహం చేసుకున్నాడన్న అతడి మాటలు నమ్మింది. మార్గాంతరంలేక అతడికి లొంగి పోయింది. చివరకు అతడిమోసాన్ని గ్రహించి అతడిని దూషించి, అతడి ఆశ్రమం విడిచి తన నివాసంచేరుకుంది. కాని ఇప్పుడామె పతిత. క్షణికోద్రేకంలో కుమారగిరి ఉన్మాదానికి, మూర్ఖతకులోబడి, తనసౌశీల్యాన్ని పోగొట్టుకుంది. బీజగుప్తుడు, యశోధరను వివాహమాడలే దని, తనే ఆమెను వివాహమాడుతున్నానని, బీజగుప్తుని త్యాగం గొప్పదని శ్వేతాంకుడు, చెప్పడంతో నిజం, బీజగుప్తుని నైజం రెండూ గ్రహించింది.

తన సమస్తమూ శ్వేతాంకునికి త్యాగంచేసి, అర్ధరాత్రి వేళ నగరం విడిచి, ఒంటరిగా నడచిపోతున్న బీజగుప్తుణ్ణి కలుసుకుంది చిత్రలేఖ. అతడిపాదాలపైబడిం ది. తన వృత్తాంతాన్ని చెప్పింది. క్షమించమని వేడుకుంది. తనభవనానికి రమ్మంది. అతడు తన ఆస్తిని త్యాగం చేసినా, ధనం తనవద్ద వున్నదంది. ఆమెనుండి ధనాన్ని స్వీకరించడానికి అతడంగీకరించకపోవడంతో తనయావదాస్తిని ఆమె కూడా త్యాగంచేసింది. బికారియైన బీజ గుప్తునివెంట, భిక్షుకియైన చిత్రలేఖ నూతన ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

తరచుగా తమ అభిప్రాయాలను మార్చుకునేవారు, పరిస్థితులకను గుణంగా మారిపోయేవాళ్ళకు ఒక స్థిరాభిప్రాయం అంటూ వుండదు. అది వాళ్ళకు తాత్కాలి కంగా ఆనందాన్నిస్తుందేమోకాని, తనను నమ్ముకున్నవాళ్ళకుమాత్రం నరకాన్ని చూపిస్తుంది. చిత్రలేఖకు బీజగుప్తునిపై వున్నది ప్రేమ, కుమారగిరిపై కలిగింది వ్యామోహం. కాని తన వ్యామోహంలో తనుపడి, ఎవరికి వారినే ప్రేమిస్తున్నానని వంచించి, తనుఆత్మవంచన చేసుకుంది. ఎప్పటికప్పుడు మారిపోమే పరిస్థితులకనుగుణంగా తనుమారిపోతూ ఆ ఇద్దరినీ బాధపెట్టి తనుబాధ పడింది. చివరకు చేసినతప్పుకు పశ్చాత్తాపంతో, తిరిగి బీజగుప్తుని సాన్నిహిత్యంలో, అతడి స్వచ్ఛమైన ప్రేమలో, అనంతమైన తృప్తిని సంతోషాన్ని పొందింది.

............

ముగింపు :

'పాపం అంటే ఏమిటి?' ఇది శిష్యుల ప్రశ్న! గ్రంథస్థజ్ఞానంకంటె, లోకానుభవమే తగినదని గురువు సమాధానం.నిజానికి మనిషికిగల లోకానుభవం కూడా దీనికి సమాధానం చెప్పలేదు. ఏ మనిషికైనా ఇతరుల అనుభవాలు తన అనుభవాలు ఎన్నటికీ కావు. ఒకవ్యక్తిపై ఏర్పరచుకున్న అభిప్రాయాలు మనిషి మనిషికి మారిపోతున్నప్పుడు మనిషిలోని పాప.పుణ్యాలకు, మంచిచెడ్డలకు అంతెక్కడ? ఒక సంవత్సరంపాటు తమ లోకానుభవాలను పొందిన తరువాత, తిరిగి శిష్యులకు గురువు ప్రశ్న 'బీజగుప్తుడు, కుమారగిరి ఇరువురిలో పాపి ఎవరు?' అసలు అంతకంటెముందు, వారిపాపాలకు మూలకారకులెవరు? వారుచేసింది పాపమైనా, పుణ్యమైనా వారి ప్రవర్తనకు కారణం చిత్రలేఖ ప్రభావంమే కదా!

భోగలాలసతకు, సుఖానికి, సంతోషానికేకాదు, బాధకు త్యాగానికి వైషమ్యాలకు, ద్వేషానికికుడా మూలకారణం స్త్రీ. విషయలోలత్వానికి సంకేతం స్త్రీ. ఆమెలో సుఖదు:ఖాలు రెండూవుంటాయి. ఇది బీజగుప్తుడికి అనుభవమైనంతగా, కుమారగిరికికాదు, కారణం, బీజగుప్తుడికి స్త్రీ పరిచయంవుంది, కుమారగిరికిలేదు. స్త్రీ సాంగత్యంలేనిదే పాపపుణ్యాలు అనుభవంకావు. స్త్రీ పురుషుడిచేత పుణ్యంచేయిస్తుంది, పాపమూ చేయిస్తుంది. తనుచేసేపని ఎట్టిదో పురుషుడే నిర్ణయించుకోవాలి. కాని దాని ఫలితాన్ని అనుభవించేది, పాపపుణ్యాలు మాత్రం పురుషుడివే! గురువు ప్రశ్న 'బీజగుప్తుడు, కుమారగిరి ఇరువురిలో పాపి ఎవరు?' మహాభారతంలో అష్టవసువుల శాపవృత్తాంతంలో అష్టమవసువు ప్రభాసుడు తనభార్యచేత ప్రేరేపింపబడి, వశిష్ఠుని గోవును అపహరించి, వాని శాపానికి గురిఅయ్యాడు. అక్కడ నేరాన్ని ప్రేరేపించిన భార్యదికాదు తప్పు, అదిచేసిన భర్తది. కనుక శిక్షకూడా అతడికే! చిత్రలేఖ ఇరువురిని ప్రేమించింది. దానివల్ల సుఖసంతోషాలను ఇరువురూ అనుభవించారు. ఆమెవల్ల బాధ ఇరువురికీ కలిగింది. ఇరువురూ పతనమయ్యారు.కనుక ఆమె చేసింది పాపమా? పుణ్యమా? అన్న ప్రశ్న అక్కడలేదు.

ఇంతకీ చిత్రలేఖ ఎవరిని పతనంచేసింది? ఎవరిని ఉద్ధరించింది? ఆమెకు బీజగుప్తునితోనూ, కుమారగిరితోనూ ప్రేమసంబంధాలున్నాయి. ఆమె తనప్రేమతో ఇరువురికి దగ్గరయ్యింది, ఇరువురిని ప్రేరేపించింది, ఇరువురిని బాధపెట్టింది. అందుకే వారు కర్మానుభవాన్ననుసరించి, ఎవరు చేయవలసినది వారు చేశారు. కర్మానుభవాన్ననుభవించారు. వారి పతనానికి ఆమెకారణంకాదు. ఏ మనిషి అయినా తాత్కాలిక ప్రలోభాలకు లొంగిపోక, విచక్షణాజ్ఞానంతో ప్రవర్తించాలని దీనిభావం. అందుకే గురువు రత్నాంబరుడు 'మనం పుణ్యంచెయ్యడంలేదు, పాపం చెయ్యడంలేదు, ఏది చెయ్యాలో అదేచేస్తున్నాము' అనడమే దీనికి సరియైన ముగింపు.

............

# సంప్రతింపు గ్రంథాలు

1. చిత్రలేఖ నవల - శ్రీ భగవతీ చరణ్ వర్మ.
తెలుగు అనువాదం- శ్రీ లంక నారాయణరావు -
గుండిమెడాస్, పవర్‌పేట, ఏలూరు. జూలై, 1960.

2. తత్వశాస్త్రం అంటే ఏమిటి?-- గరినాకిరిలెంకొ.
తెలుగు అనువాదం- శ్రీ సోదుం రామ్మోహన్.
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 1286.

3. మ్యూజింగ్స్ .. శ్రీ గుడిపాటి వేంకటాచలం.
అరుణాచల పబ్లికేషన్.

.....................